# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

ఫిబ్రవరి 4న రథ సప్తమి ..
ఆర్జిత సేవలతో పాటు బ్రేక్ దర్శనాలు రద్దు..


అనంతపురము | సంపుటి:02 | సంచిక:144 | శనివారం | జనవరి 25, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-


published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada,Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# అక్కడెందుకు కన్నాలు వేశారు..
# ఇక్కడెందుక సున్నాలు వేయిస్తున్నారు ..





-అక్కడ అసత్యమైతే ఇక్కడెలా సత్యమైనది...
-ఈ సత్యా అసత్యాలు సందుల్లోనా..
-సంచి నింపితే అంతా సత్యమవుతుందా..
-అక్కడ సంచి నింపడం లో అలసత్వం వహించారా..
-నింపిన సంచి సరి తూగడం లేదని అసత్యం చేసారా..
-సంచుల కోసం కాకుండా సత్యం కోసమే పనిచేసారా..
-మీ సత్యం సూపర్ మరి ఇన్ని అసత్యపు పనులు చేస్తున్నారే..
-ఇన్ని అసత్యాలు చేసిన అడిగే వారు లేరా..
-ఈ అడ్డగోలు వ్యవహారం ఇక ఇంతేనా..
-ఇదేమి దుర్మార్గం రా అయ్యా..
-మీకు కావాల్సిన వారయితే ఓకే..
-కానీ వారు అయితే కూల్చివేతే..
-కూల్చివేత తప్పు కాదు ..మీ తప్పుడు విధానాలే కొంత నీచం..
-ఉచ్చము నీచము కూడా ఉండదా ఓ నీతి లేని అధికారులారా..



-మీ కుట్రలతో కూటమి ప్రభుత్వానికి కష్టం రాదా..
-నాటి కుట్రలు వద్దనేగా కూటమికి పట్టం కట్టారు ..
-మీ కుట్రలతో కూటమికి కానికాలం తెచ్చి పెడుతున్నారు గా..
-కమిషనర్ గారు కన్నెత్తి చూడరా ఈ కుట్రలు..
-ఈ అక్రమ కట్టడాల కుట్రలకు కళ్లెం వేసేవారెవరు...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గి తోటి కడుగు ఈ సమాజ జీవశ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీమారదు లోకం మారదు కాలంగాలివాటు గమనానికి కాలిబాట దేనికిగొౖరెదాటు మందకి నీ జ్ఞానబోధ దేనికిఏ చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠంఏ క్షణాన మార్చుకుంది చిచ్చుల మార్గంరామబాణమార్పిందా రావణ కాష్టంకృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రంపాత రాతి గుహలు పాల రాతి గృహాలైనాఅడవి నీతి మారిందా ఎన్ని యుగాలైనావేట అదే వేటు అదే నాటి కథే

మిగతా 2లో



# ఏపీ హైకోర్టులో ఇద్దరు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం
## ఇద్దరు అదనపు జడ్జిలతో ప్రమాణం చేయించిన సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కొత్తగా నియమితులైన ఇద్దరు అదనపు న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావు తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తులుగా వీరిరువు శుక్రవారం బాధ్యలు చేపట్టడంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30 కి చేరింది. వీరిరువురిని పదోన్నతిపై హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్రానికి సిపార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సు మేరకు వీరిరువురిని అదనపు న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఈ నెల 22 వ తేదీ బుధవారం ఆమోద ముద్రవేయడం జరిగింది.హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై.లక్ష్మణరావు, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజకీయాలకు వైఎస్సార్సీపీ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి గుడ్‌బై చెప్పారు. ఈ మేరకు అనూహ్యంగా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ప్రకటించారు. తన రాజ్యసభ సభ్యత్వానికి శనివారం రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగత విభేదాలు లేవని, పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉందని పేర్కొన్నారు. రెండుసార్లు రాజ్యసభ అవకాశం ఇచ్చిన జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'ఎక్స్'లో విజయసాయి రెడ్డి ఈ విధంగా రాసుకొచ్చారు."రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. రాజ్యసభ సభ్యత్వానికి రేపు 25వ తారీఖున రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీ లోను చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడంలేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను.రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కి, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతికి సదా కృతజ్ఞుడిని. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నాని పేర్కొన్నారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా.

మిగతా 2లో



## నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

2



## ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో అపశృతి.. విచారణకు ఆదేశించిన కేంద్ర మంత్రి

2

-చదువు చదవలేక చనిపోతున్నారా..
-తల్లిదండ్రులు తపనకు తనువు చాలిస్తున్నరా..
-అధ్యాపకుల అగత్యాయిలకు అడ్డు అదుపు లేదా ..
-ఆకతాయిల అల్లరికి అసువులు బాపుతున్నారా...
-ప్రేమ ముసుగులో ప్రాణాలు పోతున్నాయా..
-తల్లితండ్రులకేందుకింత కడుపుకోతలు..
-ఈ కన్నీటి వ్యధల వెనుక ఉన్న కథలేమిటీ..
-అవి సరస్వతి ఆలయాల స్మశానాల..
-చదువుల పేరిట ఇంకెన్ని చావులు చూడాలి..
-అమ్మా సరస్వతి అనుగ్రహించవే ..



# అమ్మా సరస్వతి ఈ చావులేమిటీ...?

-పసి మొగ్గలపై పాపాలు చేస్తున్నారా..
-పుస్తకాలు మస్తిస్కం లోకెక్కక ఇలా అవుతున్నారా...
-కాలేజీల్లో ఈ బలవన్మరణానికి కారణాలేంటి..
-ఆత్మహత్యల వెనుక ఉన్న ఆంతర్య మేమిటీ..
-ఈ తల్లి ఒడిలో ఇలా అయితే ఆ తల్లి ఒడి ఇంకేం కావాలి..

(కృష్ణ సింధు ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)

"సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి .విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా ||"అనగా..సరస్వతీ, దీవెనల దాత మరియు సకల కోరికల స్వరూపిణి, నీకు నమస్కారము, నేను చదువులలో చేరుతున్నాను, నాకు ఎప్పటికీ సార్ధకత కలుగుగాక. ఓ దేవి సరస్వతీ, తామరపువ్వు వంటి కన్నులతో, జ్ఞాన స్వరూపిణి, పెద్ద కన్నులు కలిగిన అత్యంత పవిత్రమైన జ్ఞాన దేవత, దయతో నాకు జ్ఞానాన్ని అనుగ్రహించు. నేను మీకు నమస్కరిస్తున్నాను.అని బడినే గుడిగా ఆరాధిస్తూ అక్షరాలు నేర్చుకుంటున్న సరస్వతీ పుత్రులు చావుకేకలతో తనువులు చాలిస్తున్న సంఘటన లు అనాధిగా చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అందుకు కారణాలు ఏమిటన్నది ఏ ఒక్కరు కూడా నిశితంగా పరిశీలన చేసి చక్కటి పరిస్కారం చూపలేక పోతున్నారా అంతటి సమర్థులు లేని సమాజంలో ఉన్నామా అన్న ఆలోచన కలిగుతుంటే ఆవేదన తో అమ్మ కడుపు మండి పోతుంది . సృష్టికర్త ఒక బ్రహ్మ ఆ బ్రహ్మను సృష్టించినది కూడా ఒక అమ్మే అని అనేక సందర్భాల్లో వేద పండితుల ద్వారా వింటూనే ఉన్నాము. కానీ అలాంటి అమ్మ కడుపు తల్లడిల్లి పోయే ప్రమాదంలో ఉందంటే ఎవరిది లోపం ఎక్కడున్నది లోపం అన్నది అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. తల్లి తండ్రి గురువు దైవం అంటారు పెద్దలు.

మిగతా 2లో


# కావలెను

ఐదు ఎడిషన్ లతో నవ్యాంధ్రప్రదేశ్
ప్రజల ఆశయాలకు అనుగుణంగా
అడుగులు వేస్తూ అనేక అడ్డంకులు అధిగమిస్తూ
నిత్య నూతన కథనాలతో
మీ ముందుకు వస్తున్న ప్రజాభూమి దినపత్రిక కు
రాయలసీమ,ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి,
నెల్లూరు రీజనల్ బ్యూరో ఇంచార్జ్ లు కావలెను.
అనుభవం, ఆసక్తి ఉన్న వారు మాత్రమే సంప్రదించండి...

**95021 16677**

No Mediation...
Direct contact only Management

ప్రజాభూమి

## రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై

మొదటిపేజీ తరువాయి

కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా.దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించా. చంద్ర బాబు కుటుంబంతో వ్యక్తి గతంగా విభేదాలు లేవు. పవన్ కల్యాణ్‌తో చిర కాల స్నేహం ఉంది.నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్ర యా ణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృత జ్ఞతలు తెలియచేసుకుంటున్నాను" అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయి రాజీనామా ప్రకటనతో ప్రస్తుతం వైఎస్సార్సీపీ వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది.

## అక్కడెందుకు కన్నాలు వేశారు..ఇక్కడెందుకు సున్నాలు వేయిస్తున్నారు ..

మొదటిపేజీ తరువాయి

అంతానట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతాబలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుండశతాబ్దాలు చదవలేద ఈ అరణ్య కాండ"ఆనాడు ఎందుకు రాసారు బాబు ఈ పాట సినిమా కోసం ప్రేక్షకుల ఆదరణ కోసమే కదా అని సిరివెన్నెల సీతారామశాస్త్రు ని అనుకున్నారో లేదో కానీ నేడు అధికార రాజకీయ నాయకుల తీరు చూసై నిజంగా ఏమి వేసి కడిగిన ఈ అవినీతి పోదని ఎంత నిలదీస్తే అంత అవమానాలు ఎదురుకాక తప్పదని అగ్గితో కాదు గా ఇంకొక ప్రళయం వచ్చిన ఈ వ్యవస్థ ల తీరు ఇలాగే ఉంటుందనేది నిత్య సత్యం.

ఎందుకయ్యా మీకింత ఆవేశం అని ఒక నీతి గల అధికారి ప్రశ్నించారు. ఆయన నీతి ఏమిటన్నది జగమెరిగిన సత్యం.ఈ అవినీతి దహన కాండకు కొంత ఆజ్యం పోసిన మహానీయుడని చెప్పడానికి ఏ మాత్రం సందేహపడాల్సిన అవసరమే లేని పరిస్థితి.ఎందుకంటే ప్రశ్నించే ముందు తాము సరిదిద్ది సంతకాలు చేసిన పైళ్లు చూస్తే తెలిసి పోతుంది గా తప్పు చేశారో లేదో అని.మరి తప్పే చేయకుండా ఉంటే నాడు ఒక ప్లానింగ్ సెక్రటరిని ఒక టిపిఓ ని ఎందుకు బలి చేసి ఆ బీల్డింగ్ కన్నాలు వేయించి అదంతా అసత్యం మో అని తిరిగి సత్యం అనుకుని శుభ్రంగా స్లాబ్ వేయించడం వెనుక ఉన్న సత్యా అసత్యాలేమిటీ కింది స్థాయి అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి సమస్యల్లోకి నెట్టడం వెనుక ఉన్న అంతర్యమేమిటన్నది అందరికి తెలియక పోయిన అంతరాత్మ కు తెలుస్తుంది గా ఓ నీతి గల అధికారులు.

పోనీ అదంతా ఏదో సత్యమొ ఆసత్యమో గతం గతః అంటే అదే దారిలో ఆనాడు అర్ధ రూపాయి జీతం కూడా ఇవ్వకూడదని ఆర్డర్ ఉన్నా ఎల్ పీసీ లేకుండా ఉద్యోగం లో బదిలీపై వచ్చిన ఆనాటి టిపిఓ చేసిన తప్పు లకు ఇచ్చిన అనుమతులు అండగా ఉండి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న విషయాలు తెలియని నిద్రాణ వ్యవస్థలో ఉన్నారా ఈ పట్టణ ప్రణాలిక విభాగం అంటే అందుకు సమాధానం దొరకని పరిస్థితి. అయినా ఆ టిపిఓ చేసిన తప్పుడు పనులు తెలియని అయోమయం లో ఉన్నారు అనుకుంటే ఇప్పుడు కూడా అవే తప్పులు జరుగుతుంటే ఆనాటి ఈ నాటి తప్పులపై తప్పేట కొడుతుంటే కూడా అసత్యపు అబద్ధాల వాయిస్ లు విని అక్రమ నిర్మాణాలు కూల్చారు.ఇలా అక్రమ నిర్మాణాలు కూల్చడం నిజంగా శభాష్ అని మెచ్చుకోవాల్సిందే.కానీ అదే విధముగా అన్ని అక్రమ కట్టడాలు కూల్చడం కాక పోయిన కనీసం కార్పొరేషన్ కు కొంత మెరైన పన్నులు చెల్లించే టట్లు చేస్తే ఆ కార్పొరేషన్ ప్రజల సొమ్ము జీతాలు గా తీసుకున్నందుకు కృతజ్ఞత చూపినట్లు ఉంటది గా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇక వీరికి అండగా ఉంటున్నా మంటున్న ఆయా కార్పొరేటర్ లు కూడా మరింత కక్కుర్తి పడి కోట్లు సంపాదనకి కట్టడాలు కట్టించేది వారే ఆ కట్టడం కట్టే వారు వీరి కనుసన్నల్లో లేక పోతే కంప్లైంట్ ఇప్పించి కూల్చివేస్తారని కథలు చెప్పడం ఆపై కమిషన్ ఇస్తే కట్టడం కట్టుకోవడానికి అండగా ఉండేది వారే. కానీ ఈ కథలో అనుమతులు ఇచ్చే అధికారే ఆద్యుడు అవుతారు తప్ప అవసరం కోసం అసత్యపు మాటలు అబద్దాలు చెప్పి పబ్బం గడుపుకునే ఏ ఒక్కరూ కూడా అడ్రస్ ఉండరన్నది ఈ అధికారులకు తెలియదా అంటే అన్ని తెలుసు అయినా అనువణునా అవినీతి సొమ్ము కోసం ఆశ పడే అన్యాయపు పనులకు అలవాట్లకు పడిన వారు కావడంతోనే అంతా సమస్య. ఇలాంటి అధికార రాజకీయ వ్యవస్థను చూసి అమ్మో మాకొద్దు ఈ ప్రభుత్వం అని కూటమికి జై కోడితే అక్కడ కూడా వైసీపీ కార్పొరేటర్ ల కుట్రలే అధికమవుతున్నాయి. వీరితో అంటకాగుతున్న అధికార వ్యవస్థను కూటమి ప్రభుత్వం కొనసాగింపు చేయడం తోనే కూటమి ప్రభుత్వం కు కూడా కొంత చెడ్డ పేరు వస్తుందనే వాదన వినిపిస్తోంది.

## అమ్మా సరస్వతి ఈ చావులేమిటీ..?

మొదటిపేజీ తరువాయి

జన్మ నిచ్చిన తల్లి తండ్రి తరువాత గురువు లు సన్మార్గంలోకి తీసుక వస్తారనేది యదార్థం. అలాంటి గురువుల నిలయం సరస్వతి నిలయాలు.అవే ఇప్పుడు చావులకు నిలయంగా మారుతున్న సంఘటనలు చూస్తుంటే సరస్వతీ దేవికి ఏమి అపచారాలు జరుగుతున్నాయేనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయిన ఉంది. ప్రాచీన కాలంలో విద్య అనేది అగ్ర వర్ణ కులాల వారికే అని అన్న అందులో కొంత మంది మాత్రమే ప్రయోజకులు అయ్యేవారు.మిగిలిన వారు తమ వృత్తులలో కొనసాగే వారు తప్ప చదువు రాదని చదువులేదని ఇలా చితికి చేరేవారు కాదు.కారణం ఏ విద్యార్థి ఎందుకిలా ఉన్నాడో అతని మనస్సునెరిగి ఆ విద్యార్థి ఎదుర్కొంటున్న మానసిక సంఘర్షణ ను తెలుసుకుని ఆ వ్యదని పోగొట్టే ప్రయత్నం చేసి ఆ విద్యార్థి భవిష్యత్ వైపు అడుగులు వేయించే వారు. ఇక కేవలం ప్రేమ అనే ఇంకొక అతి పెద్ద సమస్య కు కూడా సరస్వతీ నిలయాలు కారణం అవుతున్నాయి.అయితే నేటి సమాజంలో జరిగే ప్రతిదీ కూడా అనాధిగా మన ప్రాచీన సంస్కృతి లో భాగమే అయితే ఇలా పెరిగిన పెరుగుతున్న పాశ్చత్య విష సంస్కృతి లేక పోవడం పెద్ద చిన్న అన్న గౌరవం కుటుంబ విలువలు ఉండేవి. దాంతో చావులు అనేవి చాలా తక్కువ గా ఉండేవి.అర క్షణం సుఖఃము కోసం అనేక యుద్దాలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి రామాయణం మహాభారతం అన్ని కూడా ఆడదాని కోసం కొట్టుకు చచ్చినవి పురాణాల ద్వారా చూసాం.కానీ నేడు జరుగుతున్న పరిణామాలు ఎంతో బాదిస్తున్నాయి.

విద్య అనేది వ్యాపారం అయిన ఈ రోజుల్లో గురువు కేవలం తరగతి గదుల్లో పుస్తకాల లో ఉన్న పాఠాలు భోదించి తమ పని అయిపోయిందని పోతున్నా రే తప్ప గురుస్తానం ఏమిటన్నది గుర్తించలేక పోతున్నారు.విద్యాలయం ఒక దేవాలయం గా ఉన్నప్పుడే ఆ విద్యకు విలువ ఉండేది.నవీన కాలం లో విద్యాలయాలు అన్ని కూడా వ్యాపార కేంద్రాలు గా మారిన నేపథ్యంలో మానవ సంబంధాలు మంట కలసి పోయి భవిష్యత్ అంధకారంలో కి నెట్టబడుతుంది. ఇందుకు ఎవరిని నిందించాలంటే ప్రతి కుటుంబం కూడా తమ పిల్లలు అది కావాలి ఇది కావాలని అత్యాశ కు పోయి పిల్లవాడి సామర్థ్యం మరిచి ఒత్తిడికి గురిచేయడం ఒంటరిగా దూరంగా వదిలి వేయడం ఇలా అనేక కారణాలతో పిల్లలు తమ మానసికస్థితిని ఆత్మ విశ్వాసం కోల్పోయి ఆత్మహత్య అనే ఓకే ఒక్క దారిని క్షనికావేశం లో ఏంచుకుని ఇలాంటి అఘాయిత్యాలుకు పాల్పడుతుంటే అల్లారు ముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులు అల్లాడి పోతున్నారు. చదువులో ఎన్నో సంస్కరణలు వస్తున్నాయే కానీ చదువుతో పాటు చక్కటి వసతులు కానీ ఆహ్లాదకరమైన వాతావరణం కానీ మానసిక పునరుత్తేజానికి మంచి గా మళ్లించే మార్గ దర్శకులు కూడా పెద్దగా లేక పోవడం ఇలంటి దురదృష్టకర సంఘట నలకు దారితీస్తున్నాయి. చాలామంది తల్లి తండ్రులు కూడా కేవలం పిల్లలని పెంచే విధానం లో కూడా విభిన్నమైన ధోరణి అవలంభించడం కూడా అతి పెద్ద ప్రమాదం గా మారుతుంది. నిన్న అనంతరపురం ,అమరావతి లో సరస్వతి నిలయాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన ఆ బిడ్డల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కారణాలు ఏవైనా ఏ తల్లికి గర్భ శోఖం వాటిల్లకూడదని ఇలాంటి దురదృష్టకర సంఘటన లపై అధ్యాపకులు కూడా ఆత్మ పరిశీలన చేసుకుని ఆవేదన తో ఉన్న పిల్లల పట్ల ఆప్యాయత అనురాగంతో ఉంటే కనీసం ఆ పిల్లలు ఆవేదన ఏమిటన్నది తెలుస్తుందని ఆ దిశగా అన్ని విద్యా సంస్థలు అడుగులు ముందుకు వేయాలని ఆశిస్తూ తల్లడిల్లి పోతున్న ఆ తల్లితండ్రులుకు మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటోంది ప్రజాభూమి దినపత్రిక.

## నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు..ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. సుమారు 45 నిమిషాలపాటు కొనసాగిన ఈ భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు.ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆర్థిక మంత్రి నిర్మలా ముందుంచారు.



వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం ముఖ్యమంత్రి.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

## ఫిబ్రవరి 4న రథ సప్తమి .. ఆర్జిత సేవలతో పాటు బ్రేక్ దర్శనాలు రద్దు..

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల :

ఫిబ్రవరి 04న తిరుమలలో మినీ బ్రహ్మోత్సవం తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్ర వారం అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరిలతో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ, నిఘా , భద్రత, శ్రీవారి సేవకులు, పుష్పాలంకరణ , విద్యుత్ అలంకరణలు, ఇంజనీరింగ్ పనులు తదితర అంశాలపై శాఖలవారీగా ఈవో సమీక్షించారు.భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఈవో సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్లను టిటిడి ఈవో పరిశీలించారు.రథసప్తమి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప స్వామి వారు ఊరేగుతూభక్తులను ఆశీర్వదించనున్నారు. ప్రతి సంవత్సరం శుక్ల పక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని ఘనంగా నిర్వహిస్తారు.

## ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో అపశృతి.. విచారణకు ఆదేశించిన కేంద్ర మంత్రి

ప్రజాభూమిప్రతినిధి,రాజమండ్రి

రాజమండ్రిలోని మధురపూడి ఎయిర్‌పోర్టు కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతుండగా కొంతభాగం కుప్పకూలింది . ఆ సమయంలో కూలీలు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.. పిల్లర్లు కుప్పకూలడంతో ఈ ప్రమాదం సంభవించింది.ఇది ఇలా ఉంటే ఈ ప్రమాదంపై కేంద్ర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి రాజమండ్రి ఎయిర్‌పోర్టు ఘటన విషయం తెలుసుకుని ఎయిర్‌పోర్ట్ అథారిటీ, పౌరవిమానయాన అధికారులతో మాట్లాడారు. ఘటనపై విచారణ జరిపి వెంటనే తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

అంతర్జాతీయ విమానాశ్రయం ..

రాజమండ్రి విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించేందుకు 2023లో నాటి కేంద్ర విమానాయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కొత్త టెర్మినల్ భవన పనులకు భూమి పూజ చేశారు. సుమారు రూ. 350 కోట్లతో కొనసాగుతున్న పనులు కొనసాగుతున్నాయి. ఈ ఎయిర్‌పోర్ట్ భవిష్యత్తులో రాత్రివేళ కూడా విమానాల ల్యాండింగ్ అయ్యేలా, టేకాఫ్ తీసుకునేలా విస్తరించడానికి చర్యలను తీసుకుంది కేంద్రప్రభుత్వం. ప్రస్తుతం రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి వారానికి 126 ఫ్లైట్లు రాకపోకలు సాగిస్తున్నాయి. రాజమండ్రి- హైదరాబాద్, రాజమండ్రి- చెన్నై, రాజమండ్రి- బెంగళూరుకు విమానాలు నడుస్తున్నాయి.


## నూతన తారు రోడ్డులకు నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాభూమి పలాస:

నౌపడా రోడ్ (వయా సౌభాగ్యనగర్, గునాలపాడు) నుండి అమలపాడు బీటి రోడ్డు వరకు సుమారు మూడున్నర కిలోమీటర్ల తారు రోడ్డుకు మరియు నూకలవానిపేట, మురిపిండివారిపేట, దుక్కవానిపేట, పూడి జగన్నాధపురం సుమారు రెండున్నర కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు గారు మరియు వజ్రపుకొత్తూరు మండల టిడిపి అధ్యక్షులు సూరాడ మోహన్ రావు మరియు ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తో కలిసి శుక్రవారం తారు రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.





## చంద్రబాబు ఏకంగా రాష్ట్రాన్నే అమ్మేసేలా ఉన్నారు

**మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఫైర్**

ప్రజాభూమి పలాస: వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ డాక్టర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.ఇంకొన్నాళ్లు ఆగితే ప్రజలకు మిగిలేది శూన్యంమెడికల్ కాలేజీలు, పోర్టులు, రోడ్లు. అన్నీ ప్రైవేటుకేనాఇదేనా చంద్రబాబు చెప్పిన సంపద సృష్టించే విధానం సూటిగా ప్రశ్నించిన డాక్టర్ సీదిరి అప్పలరాజుచంద్రబాబు వల్ల రెండేళ్లలో 2450 మెడికల్ సీట్లు లాస్ఈ ఏడాది ఏడు మెడికల్ కాలేజీల సీట్లు వద్దన్న ప్రభుత్వంఇప్పటికే 700 మెడికల్ సీట్లు కోల్పోయిన వైనంకొత్త మెడికల్ కాలేజీలన్నీ పీపీపీ విధానంలో ప్రైవేటీకరణఇప్పుడు 'సేఫ్ క్లోజ్' పేరుతో మెడికల్ కాలేజీలకు తాళాలు మెడికల్ సీట్లపై పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలిప్రభుత్వ అసమర్థ విధానాలపై ఆయన స్పందించాలిత్వరలోనే క్లోజ్ చేసిన మెడికల్ కాలేజీలను సందర్శిస్తాంఅన్ని వాస్తవాలను ప్రజలకు వినిపించే ప్రయత్నం చేస్తాంప్రెస్‌మీట్‌లోమాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వెల్లడిప్రైవేటీకరణ మీద మమకారంతో పీ–4 పేరుతో చంద్రబాబు అనుసరిస్తున్న విధానాల కారణంగా రాష్ట్రం 2450 మెడికల్ సీట్లు కోల్పోయిందని, మెడిసిన్ చదవాలన్న పేద విద్యార్థుల కలలు కల్లలయ్యాయని వైయస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆక్షేపించారు. ఏ సీఎం అయినా, రాష్ట్రంలో కొత్తగా మెడికల్ సీట్లు రావాలని ఆరాటపడతారు. కానీ, ఆ సీట్లు వద్దనే ప్రభుత్వం ఏపీలో ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అని ఆయన అన్నారు. 'సేఫ్ క్లోజ్ పేరుతో కూటమి ప్రభుత్వ మూసేసిన మెడికల్ కాలేజీలను త్వరలోనే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సందర్శించి వాటి నిర్మాణ నైపుణ్యం, స్థితిని మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. చంద్రబాబు హామీలకు గ్యారెంటీ అని ఎన్నికలకు ముందు ప్రకటించిన పవన్‌కళ్యాణ్. ఇప్పుడు ఈ ప్రైవేటీకరణ పరంపరపై ప్రజలకు ఏం సమాధానం చెబుతారని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లో డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు.సీదిరి అప్పలరాజు ప్రెస్‌మీట్ పాయింట్స్‌నాడు గొప్ప ఆశయంతో మెడికల్ కాలేజీలు:– ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న ఉద్దేశంతో నాటి సీఎం వైఎస్ జగన్ మొత్తం 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు సాధించడంతో పాటు 5 కాలేజీలు పూర్తి చేసి బోధన ప్రారంభించారు. దీంతో పాటు 2024–25లో మరో 5 కాలేజీలు ప్రారంభించే విధంగా ప్రణాళికలు రూపొందించి పనులు చివరి దశకు తీసుకొచ్చారు. 2025–26 నాటికి మరో 7 కాలేజీలు ప్రారంభించాలని నిర్ణయించారు. – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు సీఎం అయ్యాక వైఎస్ జగన్ మహోన్నత లక్ష్యంతో నాడు ప్రారంభించిన మెడికల్ కాలేజీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వైఎస్ జగన్ ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీలను మినహాయించి (పాడేరు 50 సీట్లు) మిగతా వాటిని సేఫ్ క్లోజ్ చేసి వాటిని ప్రైవేట్‌కు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించి జీవో ఇచ్చింది. ఏపీఎంఎస్ఐడీసీ దీనికి చైర్మన్‌గా ఉంటారని పేర్కొన్నారు. గత ఆగస్టు 12న సీఎం చంద్రబాబు నిర్వహించిన రివ్యూ్య మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయం





మేరకు ప్రభుత్వం ఈ విధమైన సేఫ్ క్లోజర్ ఆదేశాలు ఇచ్చినట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఒక్క మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయని చంద్రబాబు: దాదాపు 15 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు, తన హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటు చేయలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములై ఉండి కూడా రాష్ట్రానికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకురావాలన్న ఆలోచన చంద్రబాబు చేయలేదు. మరోవైపు ప్రైవేటు కాలేజీల విషయంలో మాత్రం చంద్రబాబుకు అమితాసక్తి. చంద్రబాబు పాలనలో మొత్తం 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు అనుమతులొస్తే అందులో 12 కాలేజీలకు చంద్రబాబే అనుమతులిచ్చారు. చంద్రబాబు తర్వాత సీఎం అయిన వైయస్సార్ శ్రీకాకుళం, ఒంగోలు, వైఎస్సార్ జిల్లా, అనంతపురం జిల్లాలకు మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. దివంగత వైయస్సార్ స్ఫూర్తిని కొనసాగిస్తూ వైయస్ జగన్ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకు రావాలని కృషి చేశారు. ఆయన్ను చూసి దేశంలోని అన్ని రాష్ట్రాలు మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ముందుకొస్తే కేంద్రంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఉండాలన్న నిర్ణయం తీసుకుంది. జగన్ తీసుకొచ్చిన సంస్కరణలను దేశం మొత్తం ఫాలో అవుతున్న తరుణంలో ఆయన తీసుకొచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేటుపరం చేయడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. విజయనగరం, ఏలూరు, రాజమండ్రి, నంద్యాల, మచిలీపట్నం.. మెడికల్ కాలేజీలను ప్రారంభించి క్లాసులు మొదలు కావడంతో అవి బతికిపోయాయి. లేదంటే వాటిని కూడా చంద్రబాబు మొహమాటం లేకుండా ప్రైవేటు వ్యక్తుల్లో చేతుల్లో పెట్టేవాడే. మెడికల్ సీట్లు ఎవరైనా వద్దనుకుంటారా?: 2024–25లో మొదలు కావాల్సిన ఐదు మెడికల్ కాలేజీలకు సంబంధించి అండర్ టేకింగ్ లెటర్ ఇస్తే పాడేరు, పులివెందుల కాలేజీలకు 50 సీట్ల చొప్పున ఇస్తామని సెప్టెంబర్ 11న ఇండియన్ మెడికల్ కౌన్సిల్ లేఖ రాస్తే, ఏమాత్రం ఆలోచించకుండా ఆ మర్నాడే (సెప్టెంబర్ 12న) పులివెందుల కాలేజీకి అండర్ టేకింగ్ ఇవ్వలేమని ఏపీ ప్రభుత్వం తరఫున లేఖ రాశారు. ఒక్క మెడికల్ సీటు అయినా పెంచమని కోరే ప్రభుత్వాలను చూస్తుంటాం. కానీ, కేంద్రం ఇస్తామన్న మెడికల్ సీట్లు వద్దనే ముఖ్యమంత్రి దేశంలో చంద్రబాబు తప్ప ఇంకెవరూ ఉండరు. వీటితోపాటు మార్కాపురం, మదనపల్లి, ఆదోని మెడికల్ కాలేజీలను కూడా మొదలుపెట్టే ఆలోచన లేదని చెప్పడం కన్నా దౌర్భాగ్యం ఇంకెక్కడైనా ఉంటుందా? చంద్రబాబు కారణంగా రాష్ట్రం ఇప్పటికే 700 మెడికల్ సీట్లు కోల్పోయింది. ఇవేకాకుండా 2025–26కి సంబంధించి మొదలు కావాల్సిన 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి ఉంటే మరో 1,050 సీట్లు రాష్ట్రానికి కలిసొచ్చేవి. చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం మొత్తంగా 2,450 మెడికల్ సీట్లు కోల్పోవాల్సి వచ్చింది. ప్రైవేటుపరం చేయడం విజనా?: ఇంత దరిద్రమైన పాలన అందిస్తూ రాష్ట్రాన్ని ప్రైవేటువ్యక్తుల చేతుల్లో పెట్టేస్తుంటే ఎల్లో మీడియా మాత్రం చంద్రబాబు విజనరీ అని కేజీఎఫ్ రేంజ్‌లో ఎలివేషన్లు ఇస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడానికేనా చంద్రబాబుకి అధికారం ఇచ్చింది? నీట్‌లో ఓసీ విద్యార్థికి 600 మార్కులు, ఓబీసీ విద్యార్థికి 540–550 మార్కులు వస్తే తప్ప మెడికల్ సీటు వచ్చే ఆస్కారం లేదు. మా ఆస్పత్రిలో పనిచేసే సూపర్‌వైజర్ కుమార్తెకి 538 మార్కులొచ్చినా బీసీ ఏ కేటగిరీలో సీటు రాలేదు. కేంద్రంలోని ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు భాగస్వామిగా ఉండి కూడా ప్రైవేటుకు డోర్లు బార్లా తెరుస్తున్నారంటే ఆయన ఆసక్తి ఏంటనేది ప్రజలకు అర్థం అవుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేశ్ ఎక్కడి మీటింగ్ పెట్టినా సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో సీట్లు అమ్ముకుంటున్నారని అబద్దాలతో నానా యాగీ చేశారు. కానీ అధికారంలోకి వచ్చాక ఏకంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రైవేటుకు తాకట్టు పెట్టి డాక్టర్ కావాలన్న ఆశలపై నీళ్లు చల్లేలా 2,450 మెడికల్ సీట్లను రాకుండా అడ్డుకున్నాడు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉంటే అనుబంధ ఆస్పత్రిలో పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందేది. ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో లక్షల్లో డబ్బులు కట్టి వైద్యం చేయించుకునే స్థోమత పేదలకు ఉంటుందా? ఆఖరుకి ఉచితంగా వైద్యం అందకుండా ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ పెట్టడంతోపాటు ఇన్స్యూరెన్స్ కంపెనీ చేతుల్లో పెట్టి ఆ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేయాలని చూస్తోంది ఈ కూటమి ప్రభుత్వం. పవన్‌కళ్యాణ్ సమాధానం చెప్పాలి: ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చే ప్రతి హామీకి నేను గ్యారెంటీ అని ప్రకటించిన పవన్‌కళ్యాణ్.. కోల్పోయిన మెడికల్ కాలేజీ సీట్లపై ప్రజలకు, విద్యార్థులకు ఏం సమాధానం చెబుతారు. పోర్టులు, హార్బర్లు, మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయడం, గ్రామీణ రోడ్లపై టోల్ గేట్లు పెట్టి టోల్ వసూలు చేయడం కూడా సంపద సృష్టించడం అంటారా?. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ ప్రైవేటుకి ఇవ్వడం ప్రపంచంలో ఎక్కడైనా జరిగిందా?. ఇది విజనరీ నిర్ణయం అని చెప్పుకోవడం కన్నా దౌర్భాగ్యం ఉందా. ఆఖరుకి ఆరోగ్యశ్రీ, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ సెంట్రల్ లేబరోటరీ కూడా ప్రైవేట్ చేతుల్లో పెడుతున్న చంద్రబాబు.. రాష్ట్రంలో ప్రజలకు ఏం మిగులుస్తాడనే అనుమానం కలుగుతోంది.

చంద్రబాబు ప్రైవేటుపరం చేయడంపై గొప్పగా పుస్తకాలు కూడా రాశాడు. 1999–2002 మధ్య మొదటి ఫేజ్ లో 18 కంపెనీలు, 2002–2006 మధ్య రెండో ఫేజులో 36 కంపెనీలు ప్రైవేటుపరం చేసి భ్రష్టు పట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. పిల్లలకు శాపంలా మారిన కూటమి పాలన నిన్న అనంతపురం జిల్లాలో ఫీజుల కోసం నారాయణ కాలేజీ యాజమాన్యం వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. దానికి బాధ్యుడైన మంత్రి నారాయణను అరెస్ట్ చేయాలి. ప్రభుత్వం రూ. 4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసి ఉంటే ఆ విద్యార్థి ప్రాణం పోయేది కాదు. దీనికి కూడా పవన్‌కళ్యాణ్ సారీ చెబితే సమసిపోతుందని చెబుతాడా. అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు.

అక్టోబర్,



# 100 శాతం జనన, మరణాల నమోదు జరగాల్సిందే..

## - అత్యంత సరళీకృతంగా ధ్రువీకరణ పత్రాల జారీకి కృషిచేయాలి

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

జిల్లాలో 100 శాతం జనన, మరణాల నమోదుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని, అత్యంత సరళీకృతంగా ధ్రువీకరణ పత్రాల జారీకి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా విభజన అనంతరం మొదటిసారిగా జనన మరణ సంఘటనల రిజిస్ట్రీకరణపై అంతర శాఖల సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ఏ ఒక్కరూ ఇబ్బందిపడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి తల్లీబిడ్డ డిశ్చార్జ్ అయ్యే సమయంలో జనన ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలన్నారు. మరణం సంఘటనల విషయంలో మృతుని పార్థివ దేహాన్ని బంధువులకు అప్పగించే సమయంలో మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన జనన/మరణ సంఘటన విషయంలో జననం/మరణం జరిగిన మూడు రోజుల్లో సంబంధిత ధ్రువీకరణపత్రం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇళ్లలో జరిగిన జనన సంఘటనల విషయంలో ఆ ప్రాంత పంచాయితీ సెక్రటరీ సమగ్ర విచారణ జరిపి నమోదు చేయాలని, మరణ సంఘటనకు సంబంధించి కర్మకాండలు ముగిసేలోపు సంబంధీకులకు ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. ప్రసవాలకు ఆసుపత్రికి వెళ్లేటప్పుడు తీసుకెళ్లాల్సిన పత్రాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎట్టిపరిస్థితుల్లోనూ ఉండకూడదని స్పష్టం చేశారు.

సమావేశంలో డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం గణాంక అధికారి లక్ష్మోజి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ

## - 11 దుకాణాలకు ఈ నెల 27న గెజిట్ నోటిఫికేషన్ విడుదల

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 27న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో 11 మద్యం దుకాణాలను గీత కార్మికుల ఉప కులాలకు కేటాయించేందుకు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ గీత కార్మికుల ప్రతినిధులు, అధికారులు సమక్షంలో డ్రా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ నగరం, జగ్గయ్యపేట మున్సిపాలిటీ, వీరులపాడు మండలం, తిరువూరు మండలం, ఎ.కొండూరు మండలం, నందిగామ మండలం, జగ్గయ్యపేట రూరల్ మండలాలకు ఒక్కొక్కటి చొప్పున ఏడు మద్యం దుకాణాలను గౌడ కులస్థులకు డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొండపల్లి మున్సిపాలిటీ, వత్సవాయి, రెడ్డిగూడెం మండలాలకు ఒక్కొక్కటి చొప్పున మూడు మద్యం దుకాణాలను గౌడ్ కులస్థులకు ఎంపిక చేయడం జరిగిందని, విసన్నపేట మండలం మద్యం దుకాణాన్ని శెట్టి బలిజ కులస్థులకు డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తదుపరి ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఈ నెల 27వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్‌వీ రామశివ, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి, గీత కార్మికుల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిన తనిఖీ బృందం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రమణ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర సామాజిక తనిఖీ బృందం నేతృత్వంలో పూర్తయిన తనిఖీ.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరియు పీఎం పోషణ ..సమగ్ర శిక్షణ ద్వారా అందుతున్న.వివిధ రకాలవనరుల వినియోగం..ఉపాధ్యాయులు.. విద్యార్థుల హాజరు.. వివిధ స్థాయిలలో పొందినపతకాలు..క్రీడా సంభందిత అంశాలపై సామాజిక తనిఖీ బృందం వారు 23.01.2025 నుండి 24.01.2025 తేదీ లలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 28 రకాల రిజిస్టర్లు.. డాక్యుమెంట్స్..తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంను 23.01.2025 న రుచి చూడటం, పరిసరాల పరిశీలన, మరుగుదొడ్ల పరిశీలన, నీటి సరఫరా .. త్రాగునీటి సరఫరా..తరగతులనిర్వహణ మొదలగు వాటినిపరిశీలించడం.విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరించడం జరిగింది..తేదీ 24 01.2025 న సామాజిక తనిఖీ బృందం వారిచే గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభకు స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ షేక్. ముంజాత్ ఎం.ఇ.ఓ-2..కె.. శర్వాణి మరియు స్టేట్రిసోర్సుర్సన్టి.వెంకటేశ్వరరావుఎస్ఆర్పి .పేరెంట్సుమిట సభ్యులు.. విద్యార్థులతల్లిదండ్రులు హాజరుకావడం జరిగింది.యం.వెంకటేశ్వరరావుజి. సత్యనారాయణ డిపిఆర్ఎస్తమతనిఖీ నివేదికను చదివివినిపించడ. జరిగింది.గ్రామ సభలో విద్యార్థుల తల్లిదండ్రులు ..తనిఖీ కమిటీ నేతృత్వంలో పాఠశాల నందు డొక్కాసీతమ్మమధ్యాహ్నంభోజనం, మరుగుదొడ్లు మరియు విద్యార్థుల భోధన అభ్యసన తదితర అంశాల గురించి చర్చించి వారినుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలో అన్ని రికార్డుల నిర్వహణ..నిధులవినియోగం..సమగ్ర శిక్ష కార్యక్రమాల అమలు.. అభివృద్ధి కార్యక్రమాలు..డొక్కా మధ్యాహ్నం భోజన నిర్వహణ.. అకడమిక్.. నాన్ అకడమిక్ తదితర అంశాలపై తనిఖీ బృందం సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పేరెంట్ కమిటీ సభ్యులు.. సిబ్బందిని అభినందించారు.. విద్యార్థుల భవితవ్యానికి పాఠశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

# ప్రత్యేక నిధులతో పట్టణాభివృద్ధి

## -వార్డుల వారీగా సమస్యలను గుర్తించండి -సమీక్షా సమావేశంలో బాలయ్య వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక నిధులను తీసుకొచ్చి అన్ని విధాలా అభివృద్ధి చేయాలని సంకల్పించి ముందుకు పోతున్నారని, దానికి అనుగుణంగా కౌన్సిలర్లు వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి, వివరాలను అందిచాలని వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జి లకు బాలయ్య వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాస లో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులతో కలిసి వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి కోసం త్వరలో రూ.92 కోట్ల ప్రత్యేక నిధులు వస్తాయన్నారు. దీంతో పాటు నీటి సరఫరా, పైప్ లైన్ మరమ్మత్తుల కోసం మరో రూ.120 కోట్లు, ఎస్టిపిల ఏర్పాటు తదితర అభివృద్ధి కోసం మరిన్ని నిధులను తీసుకు రావడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా వార్డుల్లో నెలకున్న సమస్యలను గుర్తించి, వాటి వివరాలను అందించాలన్నారు. అందరం కలిసి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామన్నారు. ఈ సమావేశంలో బాలయ్య పిఏ బాలాజి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం..జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ



ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం స్టేడియంలో నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరుమలరావు, డిఐజి బి. రాజకుమారి, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారులు పోలీస్ ఉన్నతాధికారులు, నగర పోలీస్ కమీషనర్ బి. రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేసిన్నట్లు ఆయన తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఉదయం 8.51 నిమిషాలకు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, చేరుకుంటారని, ఉ. 8.55 నిమిషాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంథ్ ఉ. 8.56 నిమిషాలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన నాయమూర్తి గౌరవ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, ఉ.8.57 నిమిషాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు, ఉ. 8.58 నిమిషాలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఉదయం 9 గంటలకు గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరింస్తారని తెలిపారు. అనంరతం పోలీస్ పెరేడ్‌ను పరిశీలించి తిరిగి వేదిక చేరుకుని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి గణతంత్ర దినోత్సవ సందేశం ఇస్తారన్నారు. గణతంత్ర వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై రూపొందించిన అలంకృత శకటాలను పరిశీలించి ఉత్తమంగా ఎన్నికైన శకటాలకు, మార్చ్ పాస్ట్‌లో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన కవాతు బృందాలకు జ్ఞాపికలను అందజేయనున్నారని తెలిపారు. వేడుకలలో ఇండియన్ ఆర్మీ కంటింజెంటు, కాకినాడ ఏపిఎస్‌పి 3వ బెటాలియన్, సెంట్రల్ రిజర్వు పోలీస్, తమిళనాడు రాష్ట్ర పోలీస్ దళం, విశాఖపట్నం ఏపిఎస్‌పి 16వ బెటాలియన్, ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలురు బాలికలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలురు బాలికలు, యూత్ రెడ్‌క్రాస్ బాలికలు బాలుర బృందాలు కవాతులో పాల్గొని కనువిందు చేయనున్నారన్నారు. పోలీస్‌లు బ్రాస్‌బ్యాండ్, పైపు బ్యాండ్ ప్రదర్శనలో పాల్గొంటారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, స్వాతంత్ర సమరయోధులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు.

# బాలికా సాధికారతకు చేయూచేయూ కలపాలి

## - లింగ వివక్ష రహిత సమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

## - జాతీయ బాలికా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ చేయూచేయూ కలపాల్సిన అవసరముందని, మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్).. మహిళా, శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. బాలికలు బంగారం-వారి బాల్యం కాపాడటం మనందరి బాధ్యత శీర్షికతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాలికను రక్షిద్దాం.. బాలికను చదివిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కలిసికట్టుగా లింగ వివక్ష రహిత సమ సమాజ స్థాపనకు కృషిచేయాల్సిన అవసరముందన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా వారు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశముంటుందన్నారు. వారి సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలని, సమాన అవకాశాలు పొందడం వారి హక్కు అని స్పష్టం చేశారు. ఏదో ఒక రోజుకే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో ప్రతి అడుగులోనూ వారికి చేయూతనందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెబుతూ జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

బాలల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు డా. జె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశవంతమైన జీవితానికి బాలికా సాధికారత ఇతివృత్తంతో ఈ ఏడాది జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. బాలల హక్కుల రక్షణ, పరిరక్షణకు కమిషన్ కృషిచేస్తోందన్నారు. బాలికలు సాధించిన విజయాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు తోడ్పాటు తదితరాలపై ఎప్పటికప్పుడు చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందడుగు వేయాల్సిన అవసరముందన్నారు. బాల్య వివాహాలు, వేధింపులు వంటివాటికి అడ్డుకట్ట వేయడంలో ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ నోడల్ అధికారి సాయిగీత, సీఆర్ఏఎఫ్ డైరెక్టర్ డా. పి.ఫ్రాన్సిస్ తంబి, శిశు సంక్షేమ కమిటీ సభ్యులు భార్గవ్ కుమార్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇందుమతి, విద్యాశాఖ ప్రతినిధి జీవీ రమణ, సీడీపీవో మంగమ్మ, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, సీఆర్ఏఎఫ్ సిబ్బంది, పోలీస్, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా.. అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిశ్రమల కేంద్రము అనంతపూర్ లోని కాన్ఫరెన్స్ హాల్లో 54వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి, వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 2020-23, 2023-27 పాలసీలో ఐదు యూనిట్లకు గాను 14 లక్షల 73 వేల రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. పారిశ్రామికవాడల్లో స్థలాల మంజూరుకు, పథకము మార్పు లకు, భాగ స్వామ్యం మార్పు లకు, ట్రాన్స్ఫర్ చేయ డానికి తగిన విధమైన చెక్ స్లిప్ లను తయారు చేయాల న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెక్ స్లిప్ ప్రాధాన్యతను వివరిస్తూ జిల్లాలోని అందరు అధికారులు దీనిని పాటించాలని చెప్పారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రా మికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జెడ్ఎంని ఆదేశించారు. త్వరలో జరగబోవు కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు అధికారులు సమాయత్తం కావాలని కోరారు. ఈ నెలాఖరున జరగబోయే ఉద్యానవన శాఖ కాన్క్లేవ్ కు ఉద్యానవన శాఖ మరియు సంబంధిత శాఖలు సమాయత్తం కావాలని, దీనిలో పాల్గొనడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పిలవాలని కోరారు. జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించిన కార్యాలయ వివరాలను, అందులో పనిచేస్తున్న ఆఫీసు సిబ్బంది వివరాలను ఆన్లైన్లో గూగుల్ నందు పొందుపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా పరిశ్రమల అధికారి జీఎం.శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళి మనోహర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ముని ప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి జెడ్ఎం సోనీ, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిపిఎం నాగరాజు నాయుడు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాపరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

# జె ఆర్ కె ఆర్ పాఠశాలలోఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

ప్రజాభూమి,చంద్రగిరి:




నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలోనిజే ఆర్ కే ఆర్ పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు.అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో బాలిక దినోత్సవం అని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.ఆర్.కె.ఆర్ ప్రాథమిక పాఠశాలనందు ముఖ్య అతిథిగామండలవిద్యాశాఖాధికారి నిఎస్. లలితకుమారి పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలిక విద్య కోసం భారత ప్రభుత్వం "భేటీ బచావో - భేటీ పడావో" అనే నినాదంతో విద్యావ్యవస్థలో అనేక సదుపాయాలు కల్పిస్తున్నది. బాలికల హక్కుల గురించి అవగాహన కల్పించి ,జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొని,ప్రతిఅవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ,లింగ వివక్షత లేకుండా అబ్బాయిలతో పోటీ పడుతూ,ఉన్నత శిఖరాలు అదిరోహించాలని, విద్య ద్వారానేసాధ్యమవుతుందని కావున ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు చెప్పిన విధంగా క్రమశిక్షణ పట్టుదలతో విలువలతో కూడినవిద్యనుఅభ్యసించాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

## - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి బిక్కవోలు




బిక్కవోలు మండలం, కాపవరం గ్రామం, ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ వీరాంజనేయులు, ఉమ్మడి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర నాయకులు కడితే సతీష్ లు ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్సీ ,ఎస్టీ ,బలహీన వర్గాల ప్రజలు హాజరై భూమి సమస్యలపై చర్చించి కొన్ని నిర్ణయాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కాపవరం గ్రామంలో అనేకమంది ఇళ్ల స్థలాలు లేక ఒక్కొక ఇంటిలోనూ మూడేసి కుటుంబాలు జీవిస్తున్నారని, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలోని ఎన్ ఎఫ్ సి ఎల్ కి కేటాయించిన సుమారు 380 ఎకరాల నిరోపయోగంగా ఉన్న భూములను గ్రామంలోని భూమిలేని ప్రజలకు ఉపాధి నిమిత్తం పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో గతంలో దళితులకు ప్రభుత్వం వారు కేటాయించిన అసైన్డ్ భూములను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది పెత్తందారులు అక్రమంగా ఆక్రమించుకుని, తప్పుడు రికార్డులు సృష్టించి భూములు అన్యాక్రాంతం చేశారని, ఆ భూముల విషయంలో సమగ్ర విచారణ జరిపించి, దళితుల భూములను దళితులకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ప్రజలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు ఏళ్లే సత్తిబాబు, ఏఐఎఫ్ టు యు డివిజన్ నాయకులు జట్టు లోవరాజు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్, బాబి, రాంబాబు, బత్తిన సుబ్బారావు, డోకు బుర్ర లాజరు, బత్తిన ఇస్సాకు, గద్దం యేసు, దండియా, భారతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## వేగవంతంగా జరుగుతున్న కల్వర్టు పనులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని దానిని గాళ్ళో పెడతానికి అనుభవం కలిగిన నాయకుడు, చాణిక్యుడు ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో పనులు పరుగులు పెడుతున్నాయని టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు ఉండవెల్లి సోమ సుందరం అన్నారు. జిలుగు మిల్లి మండలంలో రౌతు గూడెం నుండి తాడువాయి సుగర్ ఫ్యాక్టరీ వరకు ఆరు కోట్ల రూపాయల నిధులతో బీటీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని దానిలోని భాగంగా స్వర్ణ వారి గూడెం పంచాయతీలో లో లెవెల్ బ్రిడ్జిలు కలవట్టు పనులు చురుకుగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక సర్పంచ్ నూపా వెంకటేశ్వరరావు, పి ఆర్ జె ఈ రామానుజులు వినాయకుని గుడి వద్ద జరుగుతున్న కల్వర్టు పనులను పరిశీలించారు. పనుల నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన అధికారులను సూచించారు.

## మెయిన్ బజార్ లోని వ్యాపారస్తులు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : ఎస్సై- చెన్నారావు

ప్రజాభూమి, కామవరపుకోట



మెయిన్ బజార్ లోని వ్యాపారస్తులు విధిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని తడికలపూడి ఎస్సై చెన్నారావు అన్నారు. కామవరపుకోట భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి గుడి నందు ఎస్సై చెన్నారావు కామవరపుకోటలోని వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీసీ కెమెరాలు యొక్క అవసరమును వివరించడం జరిగినది. ప్రతి ఒక్కరు వారి షాపుల ముందు మెయిన్ రోడ్డుకు అనుసంధానించి ఏర్పాటు చేయవలసినదిగా చెప్పినారు. ఈ మధ్యకాలంలో దొంగతనాలు పెరిగిపోవడంతో సీసీ కెమెరాలు గుర్తింపు వల్ల సమస్యలను త్వరగా పరిష్కరించడం కూడా జరుగుతుందని తెలియజేసినారు. ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వందనపు మురళి,కొండూరు శ్రీధర్,కాకి సూరిబాబు,వంకర దార ఉదయ్ కుమార్, మెయిన్ బజార్ వ్యాపారస్తులు మొదలగువారు పాల్గొన్నారు.

## ఇటాలియన్ దేశస్థులకు ఘనంగా స్వాగతం పలికిన రెవ. ఫా. హృదయ రాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ధర్బగూడెం లో ఉన్న సెయింట్ పీటర్ అండ్ పాల్ బోర్డింగ్ ను సందర్శించిన ఇటాలియన్ దేశస్థులకు బోర్డింగ్ డైరెక్టర్ గా ఉన్న ఫా. హృదయ రాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారు వసతి గృహం లో ఉన్న స్పాన్సర్ పిల్లలను కలిసి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రేవ. ఫాదర్ ఈమ్మనుయేలు సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో ఉన్న పరిస్థితులను మరియూ స్పాన్సర్ ఉన్న పిల్లలను వారికి సహాయం అందిస్తున్న ఇటలీ దేశస్థుల గురించి వివరించారు. ఫాదర్. హృదయ రాజు వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ఎల్సీ , సిస్టర్. తాబిత ,సిస్టర్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తా - ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



పోలీసు సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారుఏలూరు జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లు మరియు వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.ఆర్ సిబ్బంది హెూమ్ గార్డ్స్ వారి యొక్క సమస్యలు గురించి ఎస్పీకి తెలిపారు.ఏలూరు జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి యొక్క సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రధాన కార్యాలయం ఎ1 సాల్మన్ రాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై దాడి బెల్లం ఊట ధ్వంసం

ప్రజాభూమి,టి.నరసాపురం.



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత , డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ %౨% ఎక్సైజ్ ఆఫీసర్ (డి.పి.ఇ. ఓ ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ %౨% ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల టి.నరసాపురం మండలం గండిగూడెం గ్రామం లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా గండిగూడెం గ్రామమునకు చెందిన సోలా వేంకటేశ్వర రావు అను వ్యక్తి వద్ద నుండి (5) లీటర్లు నాటు సారాయి పట్టుబడగా అతనిని అదుపులో తీసుకొని ,నేరపు సొత్తును స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది! మండలం లోని గండిగూడెం, గంగిరెడ్డిపాలెం గ్రామంలో పాత నాటు సారాయి కేసులో నిందితులు అయిన సోలా వెంకటరమన,అల్లం ఏడుకొండలులిసోలా వేంకటేశ్వర రావు, అను ముగ్గురు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ టి.నరసాపురం వారి ఎదుట 128 బి.ఎన్. ఎస్. ఎస్ చట్టం ప్రకారం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ముందు హాజరు పరచి బైండ్ ఓవర్ నమోదు చేయడమైనదిఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి.ఐ.బోగేశ్వర రావు , ఎస్.ఐ.బి.రాజేంద్ర , స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

## బిసి కాలనీలో జెకెసి ట్రస్ట్ చేతి బోరు నిర్మాణం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల పరిధిలోని వడ్డిగూడెం పంచాయతీ బీసీ కాలనీలోని హరిజనవాడలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేతి బోరు పంపును శుక్రవారం బోర్వెల్తో నిర్మించారు. వ్యవసాయ కూలీలకు గ్రామ ప్రజలకు అందరికీ ఉపయోగకరంగా ఉండే ఈ బోరు పంపు వేయడం ద్వారా స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జమాల్ ఖాన్ వారి ట్రస్ట్ కి ప్రత్యేక ధన్య వాదాలు అక్కడ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోదుగు వెంకన్నబాబు, ముత్యాల రామారావు ఎక్స్ జెడ్పిటిసి, బీరక ప్రకాశరావు, బురక కన్నారావు, సవలం రాజు, హరిబాబు, సాయిబాబు, ఉంగుటూరి వెంకటేష్, బింగి సీతమ్మ, పేరం రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్స్య సంపదతో గిరిజన మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి: పోలవరం ఎమ్మెల్యేచిర్రి బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మత్స్య సంపద అభివృద్ధితో గిరిజన మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పోలవరం శాసన సభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని దొరమామిడి గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయంలో శుక్రవారం 1,60,000 చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ గిరిజన మత్స్యకారుల, చేతివృత్తిదారుల అభివృద్ధి కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కట్టు బడి ఉందని అన్నారు. ముఖ్యంగా నియోజక వర్గం లోని నీటి వనరులలో పూడికలు తీయించడం, గట్లు పటిష్టం చేయడం వంటి అభివృద్ధి పనులను చేపడు తున్నట్లు తెలిపారు. దీనివలన ఆయా నీటి వనరులలో మత్స్య సంపద అభివృద్ధి చెంది మత్స్యకారులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని అన్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని చేతి వృత్తిదారులకు కావలసిన పనిముట్లు, ఆర్థిక సహాయం, సాంకేతిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేతి వృత్తిదారులు, మత్స్యకారులు మెరుగైన ఆదాయాలను పొందాలని సూచించారు. నియోజక వర్గంలో అవకాశం ఉన్న అన్ని నీటి వనరులలో మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో చలపతిరావు, ఫిషరీస్ ఎ డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన నాయకులు కరాటం ఉమామహేశ్వరరావు, మెట్టా బుచ్చిరాజు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వారానికి ౯౦ గంటల పని వ్యాఖ్యలను ఖండిస్తూ ఐ ఎఫ్ టి యు కరపత్రాలు విడుదల

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



వారానికి 90 గంటల పని వ్యాఖ్యలను ఖండిస్తూ ఐఎఫ్టియు కరపత్రాలను విడుదల చేసింది. మండలంలోని కోట రామచంద్రపురంలో శుక్రవారం ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి కెవి.రమణ కరపత్రాలను విడుదల చేస్తూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న పని గంటల హక్కులపై ఒకవైపున ప్రభుత్వాలు, మరోవైపున కార్పొరేట్ శక్తులు దాడులు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇందులో భాగంగానే 8 గంటల పనికి బదులు రోజుకు 15 గంటలు పనిచేయాలంటూ ఎల్ అండ్ టి చైర్మన్ హేళనగా మాట్లాడారన్నారు. ఈ వ్యాఖ్యలు దుర్మార్గమైతే, వాటిని కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, తదితరులెవరు ఖండించకపోవడం మరింత దుర్మార్గమని రమణ విమర్శించారు. గతంలో ఇదేవిధంగా ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కూడా వారానికి 70గంటలు పనిచేయాలని వ్యాఖ్యానించారన్నారు. 44 కార్మిక చట్టాల స్థానంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వానికి కార్పొరేట్ల అనుకూల ఎజెండానే కారణంగా ఉందన్నారు. ప్రజల ఆదాయ వనరులు రోజు రోజుకి దిగజారి పోతూ ఉంటే కార్పొరేట్ల ఆదాయం పదులు, వందల రెట్లు పెరిగిపోతున్న పరిస్థితి చూస్తున్నామని అయినా కార్పొరేట్లకు సూపర్ లాభాలను అందించడమే మోడీ ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు కావున కార్మిక వర్గపు హక్కులపై జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను తిరస్కరిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు నాయకులు కె రాజేష్, ఏసు, డి రాజు, కె.చందు, కె. రవివర్మ, ఎం.రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## వేతన బకాయిల కోసం సమ్మె బాట పట్టిన ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది


ప్రజాభూమి,బుట్టాయగూడెం.




తమకు రావాల్సిన వేతన బకాయిల కోసం ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది సమ్మెబాట పట్టింది. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కాంట్రాక్టు ఏజెన్సీ నుండి ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో శుక్రవారం విధులను బహిష్కరించి,సమ్మెకు దిగారు. ఈ సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మద్దతు తెలుపుతూ పేద వర్గానికి చెంది, రెక్కాడితే గాని డొక్కాడని పారిశుద్ధ్య సిబ్బందికి ఐదు నెలలుగా వేతన బకాయిలు చెల్లించకపోవడం దారుణం అన్నారు. తక్షణమే అవుట్సోర్సింగ్ సిబ్బందికి వేతన బకాయిలు చెల్లించాలని, లేనిపక్షంలో ఉద్యమి స్తామని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బంది చేస్తున్న సమ్మెకు ఆసుపత్రి పారామెడికల్ సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ డి.పార్థ సారథి, ఎస్ టి ఎల్ ఎస్ పి.రవి రాజు, ఎస్ టి ఎస్ ఎన్. మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ ఈ.రాంబాబు, జి డి ఏ హరీష్, ఫార్మసిస్ట్ ఖాదర్, తమ సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో పారిశుధ్య సిబ్బంది సూపర్వైజర్ పి వెంకటేశ్వరరావు, జాలపర్తి కృష్ణ, ఎస్. ధర్మరాజు, ముప్పిడి సుందరమ్మ, మద్రి సత్యవతి, ఎం.సుజాత, కడిమి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు




ప్రస్తుత సమాజంలో అన్నిరంగాల్లో మహిళలకు సమప్రాధాన్యత పెరిగిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు గవరవరంలోని సెయింట్ థెరిస్సా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత ద్విచక్ర వాహన ర్యాలీని ఎమ్మెల్యే, కలెక్టర్లు జెండాఊపి ప్రారంభించారు. అలాగే మేముసైతం బోర్డుపై సంతకాలు చేశారు. బాలికా రక్షణకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్ళను వెలుగులోనికి తీసుకువచ్చేందుకు జాతీయ బాలికా దినోత్సవం ఎంతగానో దోహదమని అన్నారు. మారుతున్న కాలంలో ఆడపిల్లలు విద్యా, ఉద్యోగాల్లో సమానావకాశాలుపొందగలుగుతున్నారని పేర్కొన్నారు. సమాజ ఉజ్వల భవిష్యత్తుకు ఊపిరిగా నిలిచే బాలికల్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ లింగ నిర్ధారణకు పాల్పడడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థినీలు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకోగా,, మరికొందరు ప్రదర్శించిన నాటికలు ఆలోచింపచేశాయి. అనంతరం వారికి కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, జిల్లా బాలల సంరక్షణాధికారి సిహెచ్ సూర్యచక్రవేణి, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ, మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవం

ప్రజా భూమి, కామవరపుకోట



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడుఉమ్మడి భీమరాజు మాట్లాడుతూ భేటీ బచావో బేటి పడావో అనేటటువంటి నినాదం గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈనాటి సమాజంలో బాలికలు విద్య అనేటటువంటిది చాలా అవసరము దేశానికి సమాజానికి అభివృద్ధికి చాలా అవసరం అని చెప్పేసి చెప్పడం జరిగింది బాలికల చేత ప్రతిజ్ఞ చేయించడం కూడా జరిగినది. బాలికలు దేశాభివృద్ధికి బాగా పాటుపడాలి బాగా చదువుకోవాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అంగన్వాడి సూపర్వైజర్ మంగాదేవి వీర కుమారి ఉమెన్ పోలీస్ ఎన్ పుష్పవతి, అంగన్వాడీ కార్యకర్తలు సరోజినీ సుజాత మరియు రాణి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి ఆదివాసి గిరిజన సంఘం

ప్రజాభూమి,బుట్టాయగూడెం

పంట కాలవపై అక్రమ నిర్మాణాలను తొలగించాలని, నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుట్టాయిగూడెం పంచాయతీ కార్యదర్శి దేవ ప్రియుడికి శుక్రవారం ఫిర్యాదు అందించినట్లు ఆదివాసి గిరిజన సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ బుట్టాయిగూడెం సొసైటీ సమీపంలో వాటర్ ట్యాంక్ ఎదురుగా అక్రమంగా పంట కాలువను పూడ్చి షాపు నిర్మాణం చేసి వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి గిరిజనసంఘ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వర్షాకాలంలో వరద నీళ్లు పంట కాలువ నుండి చెరువులోకి వెళ్ళటానికి ఉన్న కాలువలపై అక్రమంగా షాపులు నిర్మాణం చేయడం ద్వారా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని,రోడ్డు కోతకి గురవుతుందని అన్నారు. దీనిపై వెంటనే చర్య తీసుకుని పంట కాలవపై అక్రమ నిర్మాణం చేసిన షాపుని వెంటనే తొలగించి, పంటకాలువగానే ఉంచాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు అన్నపూర్ణ. సోమరాజు. సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

### - బేటి బాచావో బేటి పడావో పై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి, వేంపల్లె



జాతీయ బాలిక దినోత్సవాన్ని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆ పాఠశాల ఆవరణంలో బేటి బాచావో బేటి పడావో పై అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐసిడిఎస్ విస్తరణ అధికారిణి డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ సమాజంలో ఆడపిల్లలు వివక్షతకు గురవుతున్నారని, ప్రభుత్వం విరికీ అందిస్తున్న పథకాలు, సమస్యలు, హక్కుల విషయంలో సరైన సహకారం పొందలేక పోతున్న కారణంగా 2008 ఏడాది జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవంగా ప్రకటించిందన్నారు. దీంతో లింగ వ్యత్యాసం తగ్గించడం, ఆడపిల్లలపై అకృత్యాలు అరికట్టేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, దీన్ని ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే బేటి పడావో బేటి బాచావో ద్వారా మరింత అవగాహన కలిగే ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిల్లో రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ స్టాలిన్, డాక్టర్ స్వాతిసాయి, హెచ్ఇ షఫిఉన్నిషా, స్కూల్ అసిస్టెంట్ గురునాథ్ రెడ్డి, అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## అత్యంత ఘనంగా లక్కీఫ్రెండ్స్ మెగా కిట్టి పార్టీ 25 సిల్వర్ జూబ్లీ ఫంక్షన్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం కెవికెటి ఫంక్షనల్ నందు లక్కీ ఫ్రెండ్స్ మెగా కిట్టి 25 సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన కప్పల భాగ్యలక్ష్మి , చెక్క విశాలాక్షి,మాలేపల్లి రాజేశ్వరి కుసుమంచి మాధవి,కుసుమంచి లలిత ,చెక్కా నాగరత్నం ,పైడా సరిత నిర్వహించారు.ఈ సందర్భంగా చెక్క విశాలాక్షి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మా స్నేహితురాలు భాగ్యం మరియు నేను కలిసి లక్కీ ఫ్రెండ్స్ కిట్టి పార్టీని గత 25 సంవత్సరాలుగా నిరాకంటంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం ,ఇప్పటివరకు ఇలా నిర్వహించడానికి మాకు తోడ్పాటు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఈ కార్యక్రమానికి సుమారు 300 మంది మహిళలు హాజరయ్యారని, అలాగే వారందరికీ ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని ఇందులో ప్రత్యేకంగా పాల్గొన్న మహిళలకు బాపు బొమ్మ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించమని దానిలో గెలిచిన విజేతలకు బహుమతి ప్రధానం చేసామని, అలాగే ఇందులో నిర్వహించిన సారీ హౌసి సిల్వర్ హౌసి,గోల్డ్ హౌసి, అనేక ఫన్నీ గేమ్స్ లక్కీ డిప్స్, 25 రోజులకు ముందే ఆన్లైన్లో ప్రశ్నకు వేళాయరా అనే దీంతో నిర్వహించామని తెలిపారు.ఈ రోజంతా కెవికెటి ఫంక్షన్ హాల్ ను ఉచితంగా మాకు అందించిన కృష్ణ, కాచాయనకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కప్పల భాగ్యలక్ష్మి , చెక్క విశాలాక్షి,మానేపల్లి రాజేశ్వరి, కుసుమంచి మాధవి,కుసుమంచి లలిత ,చెక్కా నాగరత్నం ,పైడా సరిత అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎ4 రెండు బ్రాందీ షాపులలో ఎన్ఫోర్స్మెంట్ అండ్ ఎక్సేంజ్ అపార్ట్మెంట్ ఆదేశాల మేరకు రెగ్యులర్ ఇన్స్పెక్షన్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో ఎన్ఫోర్స్మెంట్ అండ్ ఎక్సేంజ్ అపార్ట్మెంట్ ఆదేశాల మేరకు వైన్ షాపులందు రెగ్యులర్ ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎక్స్చేంజ్ సూపరిన్టెంట్ విజయ మౌనిక మాట్లాడుతూ విజయవాడ మంగళగిరి డైరెక్టర్ ప్రొబీషన్ అండ్ ఎక్సేంజ్ ఐపీఎస్ రాహుల్ శర్మ అధికారి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో ఉన్న బ్రాందీ షాపులను సస్పెక్టెడ్ గా ఉన్న బ్రాందీ షాపులను రెగ్యులర్ ఇన్స్పెక్షన్ చేసి ఎ4 బ్రాందీ రెండు షాపుల నుండి శాంపిల్స్ తీసుకుని సస్పెక్టెడ్ షాపుల నుండి సస్పెక్టెడ్ టైం లో చెకింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్స్చేంజ్ సీఐ. శివరామ రాజు. ఎస్సై విజయ్ కుమార్, ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం పెద్దనపల్లి లో పశు-సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏలేశ్వరం మండలం ఎం పి పి గొల్లపల్లి నరసింహమూర్తి ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ టీడీపీ నాయకులు సుంకర సత్తిబాబు మాజీ ఎంపీటీసీ సభ్యులు బుద్ధ ఈశ్వరావు మండల వెట్నారీ డాక్టర్ వి ఏ ఎస్ వరలక్ష్మి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పరిశీలన భాగంగా కాకినాడలో పలు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రజాసమస్యల పరిష్కారానికి, పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ శుక్రవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. నగరంలోని రామారావుపేట నాగేశ్వరరావు వీధి, చీడిలపొర మెయిన్ డ్రెయిన్, ఉప్పుటేరును పరిశీలించారు. ఆ డ్రెయిన్ను ఎలా శుభ్రపరుస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి దుమ్ముల పేట చేరుకున్న కమిషనర్ భావన అక్కడ గార్బేజ్ కలెక్షన్ ఎక్స్లేటర్ను పరిశీలించారు. మరమ్మతుకు గురైన ఎక్స్లేటర్ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సత్యదేవుని ఆశీస్సులు తో ప్రజలుకు తోడుగా ఉంటాం

**నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యం గా పనిచేస్తా...**

**మాజీ మంత్రి వైసీపీ నాయుకులు ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు**





ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

అన్నవరం సత్యదేవుని ఆశీస్సులతో నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని మాజీ మంత్రి వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. అన్నవరంలో సత్యదేవుని తొలి పావాంచ వద్ద వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కొబ్బరికాయ కొట్టి నియోజకవర్గంలో ఆత్మీయ కలయక పేరుతో ప్రజలను నేరుగా కలవడానకి శ్రీకారం చుట్టారు ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబుకు వైసిపి నియోజకవర్గ నాయకులు, అభిమానులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

## జాతీయ ఐస్ కార్లింగ్ పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సత్కారం

ప్రజా ప్రతినిధి కాకినాడ



ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు గుల్మార్గ్ జమ్మూ కాశ్మీర్ వద్ద జరిగిన జాతీయ నాలుగవ ఐస్ కర్లింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సత్కరించారు.కాకినాడకు చెందిన ఎన్ శేషు రిషిత్ రెడ్డి, బి.నాగేంద్ర ఠాగూర్, కె.షణ్ముఖ, చైతన్య, హర్ష సబ్ జూనియర్ పోటీల్లో బంగారు పతకం సాధించగా, మిక్స్ టీం లో బి. శ్రీ దేదీప్య, అలాగే మిక్స్డ్యాబుల్స్ లో రజిత పథకం పొందింది. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అధికారి బి.తేజశ్రీ, కోచ్ హరికృష్ణ పాల్గొన్నారు.

## ఆర్ఆర్ హెచ్ ఆర్ ప్రభుత్వం ఉన్నత పాఠశా లలో జాతీయ చేతివ్రాత దినోత్సవం

**పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో జాతీయ చేతివ్రాత దినోత్సవము సందర్భంగాజిల్లాస్థాయి చేతివ్రాత పోటీలు . ఈ పోటీలలో వివిధ పాఠశాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు మూడు క్యాటగిరి లో జరిగినవి. మూడు నాలుగు ఐదు తరగతులను సబ్ జూనియర్స్ గాను, ఆరు ఏడు తరగతులు జూనియర్స్ గాను, ఎనిమిది తొమ్మిది,పది తరగతులు సీనియర్స్ గాను పరిగణించి ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ కాకినాడ డివిజన్ డివైఈవో నాయుడు వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ పోటీలలో ప్రతి విభాగం నుండి ఫస్ట్ సెకండ్ థర్డ్, ఫోర్త్ ప్లేస్ ల విజేతలైన విద్యార్థుల పేర్లు ప్రకటించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ మిడ్ డే మీల్ అందించడమైనది . ఈ కార్యక్రమాన్ని డిస్టిక్ట్ సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస వినీల్, జిల్లా చేతివ్రాత కోఆర్డినేటర్ బి. అబ్రహం హన్స్ చక్కగా నిర్వహించడం లో కీలకమైన పాత్ర పోషించారు . అనంతరము ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యహియ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పల్లా లక్ష్మణరావు విచ్చేసి విజేతలకు బహు మతులు అందించారు. తదుపరి డీఎస్ఓ వినీల్ మాట్లాడుతూ ఒక విద్యార్థి యొక్క చేతిరాత అతని తలరాత మారుస్తుందని అన్నారు. జిల్లా చేతి వ్రత కోఆర్డినేటర్ అయిన బి అబ్రహం హాన్స్మాట్లాడుతూ ఒక విద్యార్థికి చేతురాత అతని ప్రవర్తన విధానాన్ని తెలియ పరుస్తుందని అన్నారు. అనంతరము ఈ కార్యక్రమానికి రాగం పాదాలు ఓట్ ఆఫ్ థ్యాంక్స్ చెప్తూ ఒక విద్యార్థికి చేతిరాత అతని ప్రగతినీ అతని పురోగతిని తెలియ పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ పాఠశాల ఉపాధ్యాయులు ఏ సి ఎస్ రామకృష్ణ బి బాలకృష్ణ బిపిసిహెచ్ కృష్ణ ఫర్ వై రామారావు బేతా రామస్వామిజి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

ప్రజాభూమి గండేపల్లి.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం స్థానిక ఆనంద భారతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చైల్డ్ ఫండ్ ఇండియా అధ్యక్షత న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న . జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు మరల కూడదని తెలియజేసారు బాలికలు విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేయాలని చూసించారు.అదేవిధంగా బాలలు క్రమశిక్షణ తో విద్యా ను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు ఎవరైనా ఆకతాయిలు బాలలను లైంగిక వేధింపులకు గురి చేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్న ట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోను చేసి సమాచారం అందించాలని మనదేశంలో జాతీయ బాలిక ల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24 న జరుపుకుంటున్నాము. ఈ సంవత్సరం థీమ్ “ఉజ్వల భవిష్యత్ కోసం బాలికల సాధికారత” అనే నినాదంతో మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్నా లింగ ఆధారిత వివక్ష గురించి బాలికలకు అండగా ఉంటామని అమ్మాయిలు కి 18 సం లు నిండ కుండా బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోక్సో చట్టం ప్రకారం అబ్బాయి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుయజేశారు. బాలికా



దినోత్సవం సందర్భంగా బాలికలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది దుర్గా భవాని , చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది స్వాతి , రత్నసుధ, ఉషా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ వి ఎల్ రాజు ఇంఛార్జి హెచ్ఎం అప్సర్జహ స్కూల్ బాలికలు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం ఆడపిల్ల పరిరక్షణ అందరి భాధ్యత

**డా. డి. సునీత ప్రిన్సిపల్**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ బాలిక దినోత్సవంను ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత అద్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు ,ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని . పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారని వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం ‘నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్‘ పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగిందని . అమ్మాయిలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొంటున్న వివిధ రకాల సాంఘిక వివక్ష, దోపిడీని తొలగించడం చాలా అవసరమని తెలియ జెశారు. అదే విదంగా బాల్య వివాహాలు నిర్మూలించాలని, బాల్య బాల్యవివాహం చేసిన వారెవరైనా నేరస్థులే. తల్లిదండ్రులు, సంరక్షుకులు, పురోహితులు, స్నేహితులు, ఇరుగుపొరుగువారు, బాల్య వివాహానికి అనుమ తించిన కులపెద్దలు, వివాహ ఏర్పాట్లకు సహకరించిన వారందరూ నేరస్థులే.పెళ్లికి హాజరైనవారు కూడా నేరస్థుల వుతారని తెలియసేశారు. ఈ కార్యక్రమమలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ మాట్లాడుతూ ఆడమగ అనే తేడా లేకుండా అందరూ సమానమే భావనతో బ్రతకాలని, ఆడపిల్లలను గౌరవిస్తూ వారి పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు , తరువాత ఏలేశ్వరం పట్టణ వీదుల్లో విద్యారులందరూ ర్యాలీని నిర్వహించి స్లోగాన్స్ ఇస్తూ బాలాజి చౌక వద్ద మానవహారంగా ఉంటూ నినాదాలు చేశారు. అద్యపకులు వి రామ రావు , క. సురేశ్. శివప్రసాద్. వీరభద్ర రావు, ఎస్కే మదీనా, శ్రీ లక్ష్మి , కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా సతీశ్ మరియు అద్యపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్దులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం


ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మురారి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో గండేపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కేవీ నరేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు “ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత” అనే థీమ్ గురించి బాలికలకు వారి భవిష్యత్తును నడిపించడానికి మరియు సమాజంలో వారి కీలకపాత్రను గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి సరిత డిప్యూటీ డిఎంహెచ్ఓ పెద్దాపురం హాజరై ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు, ఆడపిల్ల దేశానికి గర్వకారణం అని నినదించారు, ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఎన్ వి ఎస్ బి ఆర్ శర్మ, హై స్కూల్ హెడ్ మాస్టర్ ఎ. అమ్మాజీ,పి హెచ్ ఎన్ బి రుతమ్మ, హెల్త్ సూపర్వైజర్ ఎ చెల్లారావు, హెచ్ వి ,పి ఈశ్వరమ్మ,ఎమ్ ఎల్ హెచ్ పి జి ఉషారాణి ,ఏఎన్ఎం సంపూర్ణ దుర్గ, ఆశా కార్యకర్తలు విద్యార్థినులు పాల్గొని జయప్రదం చేసినారు.

## రహదారుల అభివృద్ధికి మరో ఏడు కోట్లు: ప్రభుత్వ విఫ్ యనమల దివ్య వెల్లడి

ప్రజా భూమి తుని



తుని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు పరుస్తున్న ప్రభుత్వ విఫ్ యనమల దివ్య నిధుల పరంపర కురిపిస్తున్నారు.అధికార బాధ్యతలు స్వీకరించిన ఏడు నెలల కాలంలో 17 కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి రాబట్టారు.ఇప్పటి వరకు 10 కోట్లు తీసుకొచ్చిన యనమల దివ్య తుని, కోటనందూరు, తొండంగి మండలాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు.ఈపనులన్నీదాదాపు పూర్తి కావడంతో మరో ఏడు కోట్ల రూపాయలను ఎమ్మెల్యే యనమల దివ్య మంజూరు చేయించారు.ఎన్ఆర్జీఎస్ కింద విడుదలయిన ఈ నిధులను పంచాయితీ రాజ్ శాఖ ద్వారా మూడు మండలాల్లో రహదారులను అభివృద్ధి పర్చనున్నారు.గత ప్రభుత్వం నిర్వాకం వల్ల అతలాకుతలమైన రహదారులను అభివృద్ధి పర్చాలని సంకల్పించిన ఎమ్మెల్యే అందుకు అనుగుణంగా నిధులు రప్పిస్తున్నారు

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**-బాలికలు అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన చింతూరు ఐ టి డి ఏ పి ఓ అపూర్వ భరత్**

ప్రజా భూమి చింతూరు

అల్లూరి సీతారామరాజు చింతూరు మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవము ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన పోటీ, డ్రాయింగ్ కంపిటేషన్స్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ విచ్చేసి బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికలు అందరు చక్కగా చదువుకుని అన్నీ రంగాల్లో రాణించాలని అదేవిధంగా విద్యార్థులు అందరు వారి య్నెక్క తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని , క్రమశిక్షణతో జీవించాలని,మార్చి లో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందచేశారు.పాఠశాల గణిత,హిందీ, ఆంగ్ల ఉపాధ్యాయులతో పిల్లల యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ఐటీడీఏ తరపున ప్రత్యేక బహుమతి



అందిస్తానని ఈ కార్యక్రమంలో భాగంగా తెలిపారు. అదేవిధంగా జిల్లా ఉపవైద్యాధికారి . పి.పుల్లయ్య మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, రక్తహీనత బారినపడకుండా పిల్లలే వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించేవిద్ధంగా ఉండాలని చెప్పారు.మొదట 25 సంవత్సరాలు ఏ పిల్లలు అయితే కష్టపడతారు వారు లైఫ్ లో పైకి ఎదుగుతారు అని చెప్పియున్నారు. ఒకరికి ఒకరు సపోర్టుగా అంటూ తోటి వారికి సహాయం చేసే విధంగా ఉండాలని పిల్లలకు సూచించారు. అత్యున్నత స్థానాల్లో ఉన్న మహిళలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని , చదువుతోనే సాధికారత సాధించగలరని, సమాజంలో అసమానతలు తొలగాలి అంటే అందరూ బాలికలు ఉన్నత స్థానాల్లో ఉండే విధంగా కృషి చేయాలని చెప్పియున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై రమేష్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో ఎవరు కూడా పర్సనల్ ఇన్ఫర్మేషన్, ఫోటోస్ షేర్ చెయ్యకూడదని , సమాజంలో బాలికలు, మహిళలు పైన జరుగుతున్న అటువంటి అన్యాయాలు పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఎదురించి పోరాడే విధంగా తయారువ్వాలని ఈ కార్యక్రమంలో భాగంగా తెలియజేసారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మండల రెవెన్యూ అధికారి చిరంజీవి మాట్లాడుతూ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకూడదని మంచి స్థాయిలో ఉండాలన్నా రు . ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయగౌరి మాట్లాడుతూ బాలికలందరు చదువు పైన శ్రద్ధ చూపించాలని, అత్యున్నత స్థానాల్లో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006, న్యూట్రిషన్, పోస్కో చట్టం మొదలగు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించాలన్నా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ ,ఉపాధ్యాయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్టత్తూరులో సిసి రోడ్డుకు భూమి పూజ

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం సి కె పల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాల నుంచి పాత హరిజనవాడ వరకు సిసి రోడ్డు వేయడానికి భూమి పూజ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, స్థానిక నాయకులు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లెలో అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని సహాయ సహకారాలతో రెండు లక్షల 50 వేల రూపాయలతో చిట్టత్తూరు గ్రామ ఎంపీపీ పాఠశాల నుంచి పాత హరిజనవాడ వరకు సిసి రోడ్డు వేయడానికి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. గ్రామాలలో మెరుగైన వసతులు కల్పించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం భూములను స్వాధీనం చేసుకున్న ఎండోమెంట్ అధికారులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన భూములను ఎన్నో ఏళ్లుగా ఆక్రమించుకొని పబ్బం గడుపుతున్న వెలుగు గురవయ్య పోలేబోయిన గాలయ్య కుందూరు నడిపికొండ రెడ్డి గుర్రం చెంచయ్య గుంటక కేశవుల రెడ్డి గొల్లమారి వెంకట్ రెడ్డి వీరి చరనుంచి ఈరోజుపోలీస్ రెవెన్యూ విద్యుత్ శాఖ ల సమన్వయంతో స్వాధీనం చేసుకున్న ఎండోమెంట్ ఆక్సిడెంట్ కమిషనర్ పానకాలరావు ఆధ్వర్యంలో దేవాలయ శాఖ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులుగా మల్లాపురం ఉత్తమ్ కుమార్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మార్కాపూర్ పట్టణ 11వ బ్లాక్ ఇన్చార్జ్,యువనాయకుడు మల్లాపురం ఉత్తమ్ కుమార్ నియమితులయినట్టు వైసిపి కేంద్ర కార్యాలయం నుండి బుధువారం న ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈ సందర్భంగా మల్లాపురం ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే లు అన్నా రాంబాబుకు జంకే వెంకటరెడ్డి,కుందూరు నాగార్జున రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని ఉత్తమ్ కుమార్ తెలిపారు

## ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



వైఎస్ఆర్సిపి నాయకులు గోటూరు వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని ఎర్రగుంట్ల, జమ్మలమడుగు బైపాస్ రోడ్డు నందు ముక్తియార్ ఆయిల్ మిల్ ఎదురుగా ఏర్పాటుచేసిన నూతన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను తమ నాయకులు గోటూరు వెంకటేష్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల బస్సుల పై చర్యలు తీసుకోవాలి - డివైఎఫ్ఐ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణంలో నిబందనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల బస్సుల పై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేరి కుమార్, విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం వారు ఈ విషయమైఆర్టీవో కార్యాలయంలో రవాణా శాఖ అధికారి మురళికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు చిన్న,రమేష్ పాల్గొన్నారు.

## బాలికల మనుగడే దేశ ప్రగతి
### - విద్య, ఆరోగ్యం, సమానత్వంపై విధ్యార్థినిలకు అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



బాలికల మనుగడే దేశ ప్రగతి అని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా, ఆరోగ్య, సమానత్వం ద్వారా సాధికారత తదితర అంశాలపై విధ్యార్థినిలకు అవగాహన కల్పించారు. అలాగే ఎంఇఓ స్టాలిన్ విధ్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ పై వివరించారు. అనంతరం హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరు సమానమే అని భావించాలని, సృష్టికి మూలం స్త్రీ.. అయితే మొదటి సంతానం ఆడపిల్ల పుట్టి, ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ ఆడపిల్లలు పుట్టిన దంపతులు మగ సంతానం కావాలని ఆలోచిస్తారని తెలిపారు. ఆడపిల్లలకు వరకట్నం ఇవ్వాల్సి రావడం, కొడుకు వల్ల వంశాభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో కుటుంబ పెద్దల ఒత్తిడి కారణంగా ఆడపిల్లలు వివక్షతకు గురి అవుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మజ, ఏఎన్ఎంలు లక్ష్మీదేవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి

ప్రజాభూమి, రామచంద్రపురం




ప్రతి పంచాయతీలోనూ త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మండలం ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు. రామచంద్ర పురం మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శిలు, వివిధ శాఖల అధికారులతో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలోనూ త్రాగునీరు, పారిశుద్ధ్యం వీధి దీపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలలో మురికి కాలువలు, చెత్తాచెదారం శుభ్రపరిచే విషయంలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. మండలంలోని పాఠశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న నాణ్యమైన భోజనం , త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో అందాలని తెలిపారు. గ్రామాలలో వచ్చే సీజన్ వ్యాధులను తో అప్రమత్తంగా ఉండి వైద్యులు సరైన సమయంలో వైద్య సేవలు అందించాలని చెప్పారు. గ్రామాలలో చేతి బోర్లు, మోటర్లు మరమత్తులకు పూర్తిస్థాయిలో పంచాయితీ, మండల గ్రాండ్ నుంచి ఫండ్స్ రిలీజ్ చేస్తామని తెలిపారు. రాయలచెరువు మొరవ కాలువ సమస్య, చెరువులో మునిగిన రైతుల పట్టా భూములకు రెవెన్యూ , నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఢిల్లీ రాని మాట్లాడుతూ గ్రామాలలో గ్రామస్తులతో, రైతులతో విద్యుత్ సిబ్బంది స్నేహపూరితంగా వ్యవహరించాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వెంకటరమణ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 234 అర్జీలు వచ్చాయని ఇప్పటికీ 81 సమస్యలు పరిష్కారం జరిగాయని 45 రోజుల లోపల పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తామని తెలిపారు. రీ సర్వే గ్రామాలలో ప్రతి ఒక రైతు వాళ్ల భూములు సర్వే చేసేటప్పుడు దగ్గరుండి సర్వే చేయించుకోవాలని తెలియజేశారు. ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ అందించే పెన్షన్లు పెన్షన్ దారులు అందుబాటులో ఉండి పెన్షన్లు తీసుకోవాలని కోరారు. సర్వసభఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## మోహన్ బాబుయూనివర్శిటీని సందర్శించిన విదేశీ ప్రతినిధులు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



మోహన్ బాబు యూనివర్శిటీ మలేషియా, థాయిలాండ్, ఇండోనేషియా, దక్షిణ అమెరికాదేశాల నుండి వచ్చిన విదేశీ ప్రతినిధుల కు శుక్రవారం ఆతిథ్యం ఇచ్చింది. విశ్వవిద్యాలయ నాయకత్వ బృందంతో పాటుఎంబీయూఛాన్సలర్ పద్మశ్రీ డాక్టర్ మోహన్ బాబు, ప్రొవోస్ట్ డాక్టర్ నాగరాజ్ రామారావు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. కరుణాకరన్, సి జి ఎస్ ఓ, వికాస్ సింగ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సరథితో ఈ ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సమావేశాన్ని డీన్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఈశ్వర్ సమన్వయం చేయగా, డాక్టర్ కేశవులు మరియు డాక్టర్ ఇబ్రహీం ఇన్చార్జ్ కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. యూనివర్సిటీ మలేషియా కెలంటాన్ (యుఎంకె), మలేషియా నుండి ఈ ప్రతినిధులు పాల్గొన్నారు:డాక్టర్ వీ సేంగ్ కెవ్డాక్టర్ అర్లినా బింటి అలీడాక్టర్ నూరుల్ అక్మార్ బింటి చే జౌడిన్డాక్టర్ నూర్ హఫిజాహ్ బింటి సైదాన్.మేజో యూనివర్సిటీ, థాయిలాండ్ నుండి:డాక్టర్ యువలీడాక్టర్ రమేశ్ప్రభు రామరాజ్యూనివర్సిడాడ్ డి లాస్ ఫ్యుయెర్సాస్ ఆర్మాడాస్, దక్షిణ అమెరికానుండి:డాక్టర్ జాఫర్ మొహిద్దీన్ఇందులో ఇండోనేషియాలోని బాలీ యూనివర్సిటీప్రొఫెసర్లు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోయే పరిశోధన సహకారం గురించి చర్చలు జరిగాయి, అందులో ఎం బి యు అన్ని నాలుగు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో సహకరించి ప్రముఖ స్థాయిలో ఉన్నతమైన పరిశోధనలను ముందుకు తీసుకెళ్లనుంది. అంతేకాకుండా,ఎంబియు విద్యార్థుల కోసం విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు చేపట్టాలని కూడా ప్రతినిధులు చర్చించారు. విదేశీ ప్రతినిధులు ఎంబీయూ ఆధునిక సదుపాయాలు మరియు మౌలిక వసతులను చూసి మెచ్చుకున్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ఎం బి యు సిద్ధంగా ఉందని వారు ప్రశంసించారు. ఎం బి యు యొక్క అధ్యాపక మరియు పరిశోధనా నిబద్ధతను వారు మెచ్చుకున్నారు. ఈ సహకారం ఎం బి యు గ్లోబల్ రీసెర్చ్ మరియు విద్యాపరమైన మార్పిడి హబ్గా ఎదగడానికి మరింత ఊతం ఇస్తుంది అన్నారు.

## బాలికలకు సమాన హక్కులను కల్పిద్దాం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



: బాలికలకు కూడా బాలుర తో సమానంగా హక్కులను కల్పిద్దామని ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక రాజబాట వీధి లోని బాలికల ఉన్నత పాఠశాల నందు అవగాహనా ర్యాలి మరియు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24 తేదిన జాతీయ బాలికల దినోత్సవం మన దేశమంతా జరుపుకొని విద్య,ఆరోగ్యం, సమానత్వం గురించి, భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి అవగాహన కలిగించడం, క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్యపై దృష్టి పెట్టి తెలియజేయడం, లింగ సమానత్వాన్ని గురించి తెలియజేయడం ప్రధాన లక్ష్యమన్నారు. బాలిక విద్యలను గురించి బాలికల వారి సొంత సామర్థ్యాన్ని గ్రహించి అవకాశం, బాలిక హక్కులను రక్షించడము పోషకాహారం, లింగహింస, బాల్యవివాహలను నుండి బాలికలను రక్షించడం ,బాలికలను చదివిద్దాంవంటి ఇతరలక్షాలను అధిగమించాలని, బాలికల నిష్పత్తిని పెంచే దానికి భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు బాలికలను రక్షిద్దాం బాలికను చదివిద్దాం, కస్తూర్బా స్కూల్స్ ప్రవేశపెట్టడం నేషనల్ న్యూట్రిషన్ మిషన్ స్థాపించడము బాలికల రక్షణ దిశా చట్టాలను అమలు చేయడం జరిగిందని, స్కాన్ సెంటర్ నందు లింగ నిర్ధారణ చేస్తే వారికి జరిమానా మరియు శిక్షకు అర్హులు అని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నజీర్ బాష, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, సూపర్ వైజర్లు జయమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి, ఏఎన్ఎం సుశీల, ఉపాధ్యాయులు, ఆశ మరియు అనిత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారుల సూచనలు తప్పకుండా పాటించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:




ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ లావణ్య, సూపర్ వైజర్ ప్రతాప్ రెడ్డి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

రహదారుల సూచనలు తప్పకుండా పాటించాలని ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రొద్దుటూరు డిపో నందు ఆయన ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉద్యోగస్తులతో భద్రతా సూక్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు డిపో మేనేజర్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడుపుతున్న ప్రతి డ్రైవరు రహదారుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. అలాగే టూ వీలర్ పైన వెళ్లేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని వివరించారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో

## విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలి : ఆర్టీఓ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలని ఆర్టీవో మురళీధరన్ సూచించారు. శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీతిరుమలదేవి డిగ్రీ కళాశాలలో 36వ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఆర్టీవో మురళీధరన్ మరియు ఎం.వి.ఐలు రవీంద్ర నాయక్, హేమ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎం భాస్కర్ లు అతిథులుగా వచ్చి ట్రాఫిక్ నిబంధనలు మరియు నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలు, ప్రాణ నష్టం వీటన్నింటినీ గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎక్కువగా టూవీలర్ వాడేటువంటి వారు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అనేటువంటి విషయాల గురించి వివరంగా అందరూ తెలియజేశారు. రోడ్డుభద్రత పాటిస్తే సురక్షిత ప్రయాణాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ లో ఉద్యోగాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులకు బెంగళూరు కు చెందిన స్కిల్ ఇంటర్న్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో కళాశాల నుండి 34 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ హరి నారాయణ తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థులకు సంవత్సరానికి 5.2 లక్షల వార్షిక వేతనం వుంటుందని వివరించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయనతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపాల్ శారద, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామమోహన్, హెచ్ఓడిలు, సిబ్బంది గౌరీశంకర్, మౌనయ్య, అబ్రా అజ్మత్, గంగా భవానీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని రాణితోపు సమీపం లోని నీటి కాలువలో పడి పకీరప్ప(90) అనే వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందా డు. పోలీసుల కథనం మేరకు లింగాల మండలం మురారి చింతల గ్రామానికి చెందిన పకీరప్ప కుటుంబం పులివెందుల పట్టణంలోని పార్నపల్లె రోడ్డులో నివాసం ఉంటున్నారు. అయితే పకీరప్ప గత కొన్ని రోజుల నుంచి కనపడకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు లింగాల,పులివెందుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం స్థానిక రాణి తోపు సమీపంలో కాలువ వద్ద పకీరప్ప మృతదేహం ఆయన కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై నారాయణ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం పకీరప్ప మృతదేహాన్ని ప్రభుత్వ తరలించారు. పకీరప్ప ను ఎవరన్నా హత్య చేశారా లేక వేరే ఇతర కారణమని పోలీసుల విచారణ లో తేలనంది ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు.





## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల అర్బన్ పరిధిలోని యర్రగుడిపల్లెలో ఫ్రైడే - డ్రైడే సంద ర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి,నిల్వలున్న నీటిలో అబెట్ పిచికారీ చేసి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మాట్లా డుతూ ప్రజలు దోమకాటు కు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోద కాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే ని పాటించాలని, పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో అరోగ్య కార్యకర్త నాగమణి . ఆశా కార్యకర్తలు రాజమ్మ, నవనిత పాల్గొన్నారు.

## అధిక రోజులు నిల్వ ఉన్న నీటిని తొలగించండి

### - ప్రతి శుక్రవారం డ్రై డే పాటించండి డాక్టర్ హేమ శ్వేత

ప్రజా భూమి ఒంటిమిట్ట:



వాటర్ ట్యాంకుల్లోఅధిక రోజులు నీటి నిల్వ ఉండడంవల్ల లార్వా ఉత్పత్తి అవుతుందని తద్వారా దోమలు విపరీతంగా పెరుగుతాయని వాటి నివారణ కొరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని నీరు అధిక రోజులు నిల్వ ఉంచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్ వేసి శుభ్రపరచుకోవాలని డాక్టర్ హిమ శ్వేత అన్నారు శుక్రవారం నాడు డ్రై డే సందర్భంగా చింతలాస్పల్లి పంచాయతీలోని పత్రాపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి నిల్వ ఉన్న నీటి తొట్టెను, టైర్లను, ట్యాంకులను, శుభ్రం చేయించి బ్లీచింగ్ చెల్లించారు పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించి గ్రామంలో లార్వా ఉత్పత్తి కాకుండా ఉండేందుకు నిలువ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు నిల్వ ఉన్న నీటిలో కిరోసిన్, బ్లీచింగ్,చల్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుబ్బరాయుడు, సిహెచ్ఓ నాగరాజు, సూపర్వైజర్ మహబూబ్ బాషా, ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల



అనంతపురం నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి చరణ్ గురువారం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నారాయణ సంస్థ వైఖరిని ఖండిస్తూ తగు చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రామ లక్ష్మణ్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మీ రాజకీయాల కోసం కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతూ విద్యార్థుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకునేది ఏమైనా ఉందా లేదా అని సీఎం నారా చంద్రబాబునాయుడును గారిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని వారు డిమాండ్ చేశారు.

## రాయలసీమ సాహిత్యం సదస్సుకు డాక్టర్ పసుపులేటి శంకర్ ఆహ్వానం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాయలసీమ సాహిత్యం సదస్సుకు ముఖ్య అతిధి గా డాక్టర్ పసుపులేటి శంకర్, ఆత్మీయ అతిధిగా ముమ్మడి నారాయణరెడ్డి కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8 మరియు 9. తేదీలలో కడప నగరములోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనం నందు జరిగే కార్యక్రమానికి ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్ష కార్యదర్శులైన డాక్టర్ పసుపులేటి శంకర్ మరియు విద్వాన్ ముమ్మడి నారాయణరెడ్డి ని ఆహ్వానించారు. ఫిబ్రవరి 9 వ తేదీ ఉదయము 10 గంటలకు రాజగోపాల నాయుడు సభావేదిక నందు జరిగే రాయలసీమ సాహిత్యం సదస్సుకు డాక్టర్ పసుపులేటి శంకర్ ను ముఖ్య అతిధి గా ముమ్మడి నారాయణరెడ్డి ని ఆత్మీయ అతిథిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఓ ఎస్ డి టు గవర్నమెంట్ విప్ డాక్టర్ ఎం ప్రభాకర్ సభాధ్యక్షులుగా కవులు కె వి రమణారెడ్డి డాక్టర్ వెంకటేశ్వరచారి పాల్గొంటారు. సదస్సులో తిరుపతికి చెందిన ప్రముఖ అవధాని ఆమదాల మురళి రాయలసీమ అవధాన సాహిత్యం పైన, డి కె చదువుల బాబు బాల సాహిత్యం. పెద్దిరెడ్డి నీలవేణి స్త్రీ వాద సాహిత్యం, కొప్పోలు రెడ్డిశేఖర్ రెడ్డి నాటక సాహిత్యం మీద ప్రసంగిస్తారని వై ఎస్ ఆర్ జిల్లా రచయితల సంఘం తెలిపింది.

## తులసి రెడ్డిని కలిసిన కమలాపురం కాంగ్రెస్ నాయకులు

ప్రజాభూమి, వేంపల్లె



కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త మీగడ అశోక్ రెడ్డి శుక్రవారం వేంపల్లిలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కమలాపురం నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యల పై చర్చించారు. గతం లో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గ్రామం లో కనిపిస్తాయని, వాటిని ప్రజలకు గుర్తు చేయాలని తులసి రెడ్డి అన్నారు. ప్రత్యేక హెూదా, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాంగ్రెస్ తోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలలోకి బలంగా తీసుకుపోవాలన్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మహబూబ్ భాష, మైసూరా రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, త్రిచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరకు కందులు అమ్ముకోవడానికి తమ పేర్లు,పొలం వివరాలు ఆర్ ఎస్ కె లో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని కందులు పండించిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అమ్ము కోవాలంటే వాటి వివరాలను వారికి సంబంధించిన ఆర్, ఎస్ ఎస్, కె, లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెద్ద దుద్యాల గ్రామంలో సాగు చేసిన శనగ,నువ్వు ల పంటలను పరిశీలించిన అనంతరం ఆయన రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రభిలో సాగు చేసిన పంటలను పరిశీలించి నువ్వు పంటలో సస్య రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు.రసం పీల్చే పురుగుల ఉధృతి నివారణకు గాను వేప నూనె ను 5 యమ్.యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. అలాగే రభి లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు.రైతులు ఈ కేవైసి తప్పనిసరిగా చేసుకోవాలి అని సూచించారు.రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం ప్రతి రైతు లబ్ది పొందాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రామాంజినేయ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,కొండారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి,పరమేశ్వర రెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యావంతులై అన్ని రంగాలలో రాణించాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఉన్నత విద్యతోనే బాలికలు అభివృద్ధి బాటలో పయనించి, అన్ని రంగాలలో రాణించగలరని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, హెచ్ఎం రవీంద్రబాబు, తెలుగు పండిట్ మహేష్ కుమార్ అన్నారు. కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పి.సి. వైస్ చైర్మన్ సుహానా బేగం ఆధ్వర్యంలో జాతీయ బాలికాదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అంటూ అణుబాంబుప్రయోగాలు, అంతరిక్ష యానాలు వంటి బలమైన రంగాల్లో సునాయాసంగా మహిళలు రాణించడం హర్షించదగ్గ విషయం అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలు మాత్రమే ఉండటం సమాజ తిరోగమనమేన న్నారు. క్రికెట్, టెన్నిస్ వంటి క్రీడలలోనూ మహిళలు పురుషులకు తీసిపోని విధంగా రాణిస్తున్నా రంటూ ప్రశంసించారు. మహిళలు సాధించిన విజయాలను పాఠ్యాంశాలలో చేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన " బేటి బచావో - బేటి పఢావో" నినాదం అమలయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మదర్ తెరిసా, సావిత్రిబాయి పూలే వంటి సమాజ సేవకులను ఆదర్శంగా తీసుకొని బాలికలుఅన్ని రంగాల లో రాణించాలని వారు పిలుపునిచ్చారు.బాలికా దినోత్సవం పై చక్కగా మాట్లాడిన శిరీష, తేజశ్రీ, వహీద, రసిదాబి లను సుహానా బేగం అభినందించి బహుమతులు అందజేశారు. బాలికలు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాలలో రాణించాలని సుహానా బేగం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, మహేష్ కుమార్, సురేష్ కుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గుంతల మయం అయిపోతున్న రోడ్డు పట్టించుకోని ఉన్నత అధికారులు

### అధికలోడు లారీలు వెళ్తుండడంతో ఈ గుంతలు పడుతున్నాయి

### సారూ జర చూడు మా రోడ్డు అంటున్న ప్రజలు

ప్రజాభూమి, పులివెందుల



నిత్యం రద్దీగా ఉండేప్రధాన రహదారి పరిస్థితి చాలా అధ్వానంగా అయిపోతున్నాయని, ఇందుకు కారణం అధికలోడు సిమెంటులారీలు, టిప్పర్లు ఈ రోడ్డుపై వెళ్లడమే కారణమని అధికారులకు తెలిసి నా కూడా వారు పట్టించుకోవడంలేదని, లారీ లోడ్ కన్నా అధిక లోడ్ వేసుకొని వెళ్లడంతో ఈ రోడ్లు గుంతలు పడుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల-ముద్దనూరు ప్రధాన రహదారి మార్గమధ్యంలో తుమ్మలపల్లి నుండి ఇనగనూరు వరకు ఇనగలూరు నుంచి మల్లెల గ్రామం దాటేంత వరకు వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రోడ్లపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలతో రాత్రి వేళల్లో అటు వైపు వెళ్ళే ద్విచక్ర వాహనదారులు, వాహనదారులు గమ్యం చేరటం ప్రమాదకరంగా మారింది. ప్రతి రోజు రాత్రి, పగలు అధిక సంఖ్యలో టిప్పర్లు అధిక లోడుతో సిమెంటు లారీలు ఈ రోడ్లపై ప్రయానిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదకర స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. ప్రభుత్వము ఆ గుంతలను పూడిపించినప్పటికీ మళ్లీ అధికలోడు వాహనాలు వెళ్లడంతో మళ్లీ గుంతలు పడుతున్నాయని పరిసర గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రజలు ప్రశ్నించిన ప్రతి సారి అధికారులు తూతూ మంత్రంగా గుంతలను తాత్కాలికంగా పూడుస్తున్నప్పటికి,అధిక లోడ్ లారిల వల్ల కొద్దీ రోజులకే తిరిగి గుంతలు ఏర్పడు తున్నాయి. కొద్ది రోజుల క్రితం ఈ గుంతలలో పడి ఒక లారీ అదుపుతప్పి బోల్తా పడిన విషయం అందరికీ తెలిసినదే, గత నెలలో ఒక ఉద్యోగి భోజ నానికి ఇంటికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం కూడా తెలిసినదే, ప్రమాదా లకు గురవుతున్న ఈ రోడ్డును మాత్రం పూర్తిగా బాగు చేయకపోవడం తో పాటు అధిక లోడు లారీలను నియంత్రించాల్సిన అధికారులే లంచాలు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రని ప్రజలు అంటున్నారు. ఈ గుంతలు రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించి అధికలోడు వేసుకొా ని తిరిగే సిమెంటు లారీలను ,టిప్పర్లను అదుపు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## విద్యార్థులు ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి

### వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



విద్యార్థిని విద్యార్థులు యువతులు చిన్న చిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా, మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకు డు రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మనో ధైర్యం నింపడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు యువతులు మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక వొత్తిల్లను తగ్గించుకోవడానికి, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. రోజువారి కార్యక్రమాలు, కళాశాలలో పరీక్షల కు సిద్ధం కావడం, చదివినది గుర్తు లేకపోవడం, ఎవరైనా అవమానకరంగా గేలిచేసిన ఆత్మహత్యమే శరణ్యం అని భావించడం సరికాద ని అన్నారు.తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేం దుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని అన్నారు.యోగ, ధ్యానం తో మానసికంగా ఒత్తిళ్లను, ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు, 20,200 నగదు స్వాధీనం

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని చిన్న కత్తెర గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న పేకాట రాయిల్లు ను అరెస్టు చేసి వారి వద్ద నుండి 20,200 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ ఐ మొయిద్దీన్ తెలిపిన సమాచారం మేరకు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారని సమాచార రావడంతో సిఐ దస్తగిరి ఆదేశానుసారం గ్రామ పడమర దిక్కున ఉన్న సినీ తోటలో పేకాడుతున్న బండి శివ శంకర్ రెడ్డి, తో పాటు మరో నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న పీక ముక్కలను నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బద్వేలు నియోజకవర్గం పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రవీంద్ర రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:





పోరుమామిళ్ల పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని కలిసి బద్వేలు నియోజకవర్గంలోని పార్టీ ప్రజా ప్రతినిధులతో ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలకు ఏకష్టం వచ్చినా తోడుంటానంటూ భరోసానిచ్చారు. పార్టీ బలోపేతం అంశంపై చర్చించారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలిచ్చి పబ్బం గడుపుకుని అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం గత 8 నెలలుగా హామీలను నెరవేర్చ కపోవడం దారుణమన్నారు.

ప్రతిరైతుకు పెట్టుబడి నిధి కింద రూ.20వేలు సహాయం చేస్తామని చంద్రబాబు చెప్పారని, ఈ పథకాన్ని అమలు చేయక పోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి ద్వారా రూ.18వేలు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నార న్నారు. తల్లికి వందనం పథకం అమలుకు పంగనా మాలు పెట్టారన్నారు. నిరుద్యోగ యువతకు అంది స్తామని చెప్పిన నిరుద్యోగ భృతికి ఎగనామం పెట్టారంటూ ఎద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్ అమలు మాటే ఎత్తడం లేదంటూ మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి ఏ పథకం అందకపోతుండడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ట్రూఆప్ చార్జీల పేరుతో విద్యుత్చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలియజేశారు.పార్టీ కోసం కష్టపడీ పనిచేసే వారికి వైఎస్సార్ సీపీ లో సుముచిత స్థానం లభిస్తుందని అన్నారు. వివిధ పదవుల్లో నూతనంగా నియమితులైన వారు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు,వివిధ పదవుల్లో నూతనంగా నియమితులైన వారు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికు పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్లు సీఎం భాష, సాగిలిసుదర్శన్, రవికుమార్ రెడ్డి, ముడమాల ప్రభాకర్ రెడ్డి, సుందర్ రామిరెడ్డి, హనుమంత్ రెడ్డి, ఎంపీపీ నారాయణ, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మాజీ ఆప్కాస్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, జిల్లా అనుబంధం విభాగాల అధ్యక్షులు రాజీవ్, రాళ్లపల్లి నరసింహులు, రమేష్ బాబు, చిత్తా శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, కలసపాడు ఎంపీపీ నారాయణ, జడ్పిటిసిలు గురివిరెడ్డి, ముత్యాల ప్రసాద్, ఎంపిటీసీలు ఇషాక్, ముత్తుజ, గురప్ప వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు యోగానంద రెడ్డి, 28వ వార్డు ఏరియా కన్వీనర్ చెన్న కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మాజీ ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సీతారాం రెడ్డి, షేక్ మస్తాన్, మనీ, రోప్, షేక్ ఇలియాజ్ భాషా,పట్టాభి, సుబ్బారావు, శేఖర్, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు చలి దుప్పట్ల పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:




పోరుమామిళ్ల పట్టణంలోని బ్లెస్డ్ బ్రియాన్ ఆశ్రమం మరియు ఓ.ఎల్.ఎఫ్. ఆర్ఫనేజ్ హెూమ్ లలో ఉంటూ చదువుతున్న బాలికలు 280 మందికి చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు చలికాలంలో పిల్లలు చలికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. వీటిని బ్లెస్డ్ బ్రియాన్ ఆశ్రమంలో మదర్ తెరిసా ట్రస్ట్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి, ఆరోగ్య రాణి దంపతుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, ఓ.ఎల్.ఎఫ్. ఆర్ఫనేజ్ హెూమ్ లో సిస్టర్. భారతి, జి శ్రీకాంత్ రెడ్డి ఎల్ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. హాజరైన విద్యార్థినులు సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాభూమి | సత్యసాయి, అనంతపురం

## లేపాక్షి విద్యార్థికి అరుదైన అవకాశం

### రిపబ్లిక్ డే ఉత్సవాల్లో పాల్గొనాలని గవర్నర్ కార్యాలయం నుండి పిలుపు.

ప్రజాభూమి ,లేపాక్షి:



లేపాక్షి విద్యార్థికి అరుదైన అవకాశం వచ్చింది. ఈనెల 26న విజయవాడలో నిర్వహించే రిపబ్లిక్ డే ఉత్సవాల్లో పాల్గొనాలని గవర్నర్ కార్యాలయం నుండి పిలుపు రావడంతో స్థానిక ఓరియంటల్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు వివిసి గిరి తో పాటు ఉపాధ్యా యులు, విద్యార్థి సాయికిరణ్ ఉబ్బితబిబ్బయ్యారు. వివరాల్లోకి వెళితే స్థానిక నీలం సంజీవరెడ్డి ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో సాయికిరణ్ మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్గా నిలిచారు. ఈ నేపథ్యంలో శు క్రవారం రాష్ట్ర గవర్నర్ కార్యాలయం నుండి సాయికిరణ్ రిపబ్లిక్ డే ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారని, ఆ విద్యార్థిని రిపబ్లిక్ డే ఉత్సవాలకు పంపాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు పీవీసీగిరికి సమాచారం అందింది. దీంతో ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి తో పాటు ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహ మూర్తులతో పాటు పలువురు ఉపాధ్యాయులు సాయికిరణ్ ను అభినందించారు. అదేవిధంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## పరిటాల రవీంద్ర ఘాటు వద్ద ఘనంగా నివాళులర్పించిన ఎంపీ అంబిక

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం





తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి క్రీస్తుశేషులు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వెంకటాపురంలోని ఘాట్ ని సందర్శించి ఘనంగా నివాళులర్పించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ. పరిటాల రవి బడుగు బలహీన వర్గాల కు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల హృదయాల్లో శిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతని అన్నారు. ఫ్యాక్షనిస్టుల అరాచకాలను ఎదుర్కొని ప్రజల సంక్షేమం కోసం త్యాగం చేసిన ధీరుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, మంత్రిగా, పరిటాల రవి అందించిన సేవలు మరువలేనివని, సమాజ సమానత్వం కోసం పోరాడుతూ ప్రజల మధ్య తుది వీడ్కోలు తీసుకొన్నారు. ఆఖరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన పరిటాల సేవలు స్మరించుకుంటూ ఆయనను అభిమానించిన ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి.కె పార్థసారథి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుడిపూడి శ్రీధర్ చౌదరి, టిడిపి జిల్లా నాయకులు పరిటాల శ్రీరాములు, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోదీన్, గడ్డం సుబ్రహ్మణ్యం, ఆలమ్ నర్సానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మిద్దాం

ప్రజాభూమి, లేపాక్షి



నేటి ఆధునిక సమాజంలో బాల్యవివాహాలను పూర్తి గా అరికట్టి బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ను నిర్మిద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం బాల్యవివాహాల నిషేధంపై బాలికలను చైతన్య అరచేందుకు కేజీబీవీ పాఠశాలలో ఒక కార్యక్రమాన్ని అంగన్వాడీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ నీలిమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి, మంజుల మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల అమ్మాయిల ఆరోగ్యం పాడవడంతో పాటు, బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉండరన్నారు. పుట్టిన ప్రతి బిడ్డ చదవాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మాయిల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తుండగా వాటిని కాదని తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మెట్టినింటికి పంపడం హాస్యాస్పదమన్నారు. బాల్యవివాహాలు ఎక్కడ జరిగినా ఆ గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తకు గానీ, ఉన్నతాధికారులకు గాని విషయాన్ని తెలియపరచాల్సిన అవసరం మీ మీదే ఉందని విద్యార్థినులకు హిత బోధ చేశారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సంపూర్ణమ్మ, భాగ్యమ్మ ,మాధవి, శైలజ, మంజుల, మహిళా పోలీసులు, కస్తూరిబా ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతులందరూ రక్తదానం చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆరోగ్యమైన వారందరూ రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం ఏఐఓ సిడి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఔషధ కార్యాలయం ముందు మెడికల్ రిప్రజెంటేటివ్ లు, మెడికల్ షాపుల నిర్వాహకులు రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు ప్రతి మూడు, ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చున్నారు. అలా రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందన్నారు. అయితే రక్తదానం చేయడం వల్ల అనారోగ్యానికి గురవుతారన్న అపోహలను విడనాడాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో భాగంగా హిందూపురంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెమిస్ట్స్ అధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యక్షులు బద్రీ , కార్యదర్శి నాగరాజు , కోశాధికారి అనిల్ ,అజంతుల్లా, రాజేష్, శివప్రకాష్ లతో పాటు మెడకల్ రిప్రజెంటేటివ్ లు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ కు హెడ్మాష్టర్ విరాళం

ప్రజాభూమి, అనంతపురము

పేదల ఆకలి తీరుస్తున్న "అన్న క్యాంటీన్" కు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి తన వంతు విరాళమిచ్చారు. అనంతపురం జిల్లా విడపనకల్ మండలం పాల్తూరు మెయిన్ స్కూల్ హెడ్మాష్టర్ గా పనిచేస్తున్న,యాడికి మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా, జిల్లాస్థాయి ఉత్తమ టీచర్ గా అవార్డులు అందుకున్న ఆయన రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం అనంతపురంలోని అన్న క్యాంటీన్ వద్ద రూ.1116 నగదును స్థానిక మేనేజర్ కు అందజేశారు.

## ఆర్ జి పల్లెలో పశువైద్య శిబిరం

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని రాజు గురువాయిపల్లి లో శుక్రవారం పశు వైద్యాధికారులువైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి వాసా శ్రీనివాస ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నట్టల నివారణ మందులతో పాటు వివిధ రకాల వ్యాధు వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వాటికి వైద్యం చేశారు.

## ముదిగుబ్బలో ఘనంగా పరిటాల వర్ధంతి

ప్రజా భూమి, ముదిగుబ్బ



మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ముదిగుబ్బలో టిడిపి శ్రేణులు, పరిటాల అభిమానులు పెద్దఎత్తున హాజరై ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్, పరిటాలకు జోహార్లు పలుకుతూ నినాదాలు చేశారు. బస్ షెల్టర్ నందు, ఎన్టీఆర్ కూడలిలో భారీగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ముందు టిడిపి శ్రేణులు వేరువేరుగా పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూజలు నిర్వహించి, ఘన నివాళులర్పించారు. అనంతరం మండలంలోని దొరిగల్లు మర్తాడు కొడవాండ్లపల్లి, ఏబిపల్లితండా, సానేవారిపల్లి, ముక్తాపురం, ఒడ్డుకిందతండా, జేకేపల్లి, రాళ్ల అనంత పురం, ఉప్పలపాడు, మంగళమడక, పొడరాళ్లపల్లి, చిన్న కోట్ల, భూధనాంపల్లి, ఈదులపల్లి, మల్లేపల్లి, తప్పిట వారి పల్లి, సానేవారిపల్లి తదితర పంచాయతీల నుండి భారీగా ప్రజలు వెంకటాపురం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంల్లో టిడిపి కన్వీనర్ కరణం ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలమనోహర్ నాయుడు, కొలసాని చంద్ర, గుత్తా ఉత్తమనాయుడు, మహిళా నాయకురాలు రాధమ్మ, డిష్ రామంజి, సూరి, నాగలగుబ్బల శేఖర్, గుర్తి నంద, మహబూబ్ పీరా, తుమ్మల సురేంద్ర, అన్నమనేని ఆనంద్, మల్లెల నారాయణస్వామి, గాండ్ల వారి పల్లి బాలరాజు, కార్పెంటర్ రామ్మూర్తి, రామాంజనేయులు, చంద్ర, జానీ, దొరిగల్లు నరసింహులు, రామకృష్ణ, శ్రీనివాసులు, కేశవ, రమేష్ తదితరులు ఉన్నారు.



### టిఎన్ పాలెం లో...

ముదిగుబ్బ మండలంలోని తిమ్మనాయని పాలెం ప్రాథమిక పాఠశాలలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు నివాళు లర్పించారు. అనంతరం టిడిపి నాయకుడు పాలెం రాఘవ ప్రభావతీలు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. దీంతో పాఠశాల చైర్మన్ నాగేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## స్వయంశక్తి సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

### -ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
### - మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విశ్వ జ్యోతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపాలిటీలోని స్వయం శక్తి సహాయక మహిళా సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ విశ్వ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో మహిళా సంఘాల ఆర్.పి.లకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా పట్టణ పేద మహిళలను సంఘాలు సమైఖ్యలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఋణాలు, ఇతర సంస్థలతో ఆర్థిక, ఆర్థికేతర సమన్వయము ఏర్పాటు చేయటం, జీవనోపాదులను అభివృద్ధి చేయటం, నైపుణ్యం, వ్యాపారాభివృద్ధి శిక్షణలను అందించటం, పట్టణ నిస్సహాయుల జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మెప్మా సంస్థ నిర్విరామముగా పనిచేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు చెల్లించడం ద్వారా మరింత అధికంగా రుణాలు తీసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వీటితో పాటు పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను మరింత వృద్ధి చేయుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక, సామాజిక పథకాలపై ప్రతి మహిళలకు అవగాహన పెంచుకుని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని మెప్మా సంస్థ నిశ్చయించుకొని సంబంధిత అన్ని అంశాలను సమీకరించి పుస్తకరూపంలో తీసుకురావడం జరిగిందని తెలిపారు. సంబంధిత పుస్తకాలను ఓ.బి.లు, ఆర్.పి.లకు అందజేశారు. ఈ కార్యక్రమములో మెప్మా టి.ఇ. ఐ.బి.భవాని, డి.యం.సి. ఎల్. గంగులయ్య, డి..ఈ.ఓ. ఇబ్రహీం ఖాన్, సి..ఓ.లు తౌసిఫ్, నాగేశ్వరి, పరం జ్యోతి, వరలక్ష్మి, గంగరత్నలు, పట్టణ సమాఖ్య ఓ.బి.లు విజయ లక్ష్మి, సరస్వతమ్మ, ఆర్.సుజాత, నలిజాక్షి, శంకరమ్మ, పట్టణ సమాఖ్య ఆర్.పి.లు, సమాఖ్య ఆర్.పి.లు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శులు ఎంతో కీలకం

### -తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
### - జిల్లా పంచాయతీ అధికారిణి సమత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మండలాల్లో ఉన్న పంచాయతీల అభివృద్ధిలో ఆయా పంచాయతీల కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారిణి సమత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో అభివృద్ధి, నిధులు తదితర అంశాలపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత పంచాయతీల వారీగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి తదితర అంశాలపై కార్యదర్శులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పంచాయతీల్లో మెరుగైన నీటి సరఫరాలకు అవసరమైన చర్యలను త్వరగా చేపట్టాలన్నారు. నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. ఎక్కడైనా ఓహెచ్ఆర్ ట్యాంకులు మరమ్మతులకు గురైతే నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించి మెరుగైన నీటి సరఫరాలకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి తోడు పంచాయతీలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ విధంగా పంచాయతీల్లో వంద శాతం ఆస్తి, నీటి పన్నులు వసూలు చేయాలన్నారు. పంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా పన్నులు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఆమె కిరికెర పంచాయితీ లోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి, ఈ ఓ ఆర్ డిలతో పాటు వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర -మండల కన్వీనర్ పంపు కొండప్ప

ప్రజాభూమి, రాప్తాడు :



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత పరిటాల రవీంద్ర అని మండల కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర 20వ వర్ధంతిని ఘనంగా తెదేపా నాయకులు నిర్వహించారు . ఈ సందర్భంగా ముందుగా దివంగత నేత పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జోహార్ పరిటాల రవీంద్ర అంటూ నినాదాలు చేశారు. అనంతరం తెదేపా నాయకులు మాట్లా డుతూ పరిటాల రవీంద్ర బడుగు బలహీన వర్గాల కోసం పెత్తందారులతో పోరాడి ప్రజ లకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క తెదేపా కార్యకర్త ప్రజాసేవలో ముందుండాలని అన్నారు . అనంతరం మండల తెదేపా నాయకులు వెంకటాపురం తరలివెళ్లి పరిటాల ఘాట్ వద్ద నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు సాకే జయరాముడు, గోనిపట్ల శ్రీనివాసులు , మరోరు గోపాల్, గుజ్జల నారాయణ స్వామి, పంపు ఇంద్ర, గంగల కుంట రమణ, కృష్ణ ,జూటూరు రామకృష్ణ ,రామనేపల్లి రాము , స్వర్ణక్క, కేశవ, సాకే నారాయణస్వామి , సాకే అనిల్, పంపు నారాయణ,లక్ష్మన్న,ముత్యాలప్ప ,దండు నరేంద్ర,తలారి శివ ,రవి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఎంతో ప్రయోజనం-పోస్ట్ మాస్టర్ మార్కండేయులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తపాలా శాఖలో అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఆడపిల్లలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని స్థానిక ప్రధాన తపాలా కార్యాలయ పోస్ట్ మాస్టర్ మార్కండేయులు పేర్కొన్నారు. శుక్రవారం బాలికా సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖాతా లు తెరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పథకం ప్రారంభించి పదేళ్లు పూర్తయిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆడపిల్ల భవిష్యత్తును దీర్ఘ దృష్టితో ఆలోచించి భేటీ బచావో భేటి పడావో పథకాన్ని సరిగ్గా పది సంవత్సరాల క్రితం 2015న ప్రారంభించడం జరిగిందన్నారు. బాలికల సంరక్షణపై శ్రద్ధ పెట్టి వారి ఉన్నత విద్యా అవకాశాలు పెంచి తద్వారా మహిళా సాధికారికతను, సమానత్వాన్ని సాధించాలన్నదే ఆశయమని తెలియజేశారు. పోలీసు సర్కిల్ ఇన్ స్పెక్టర్లు జనార్ధన్, ఆంజనేయులు తమ కుమార్తెల పేరిట సంబంధిత ఖాతాలు తెరచి మాట్లాడారు. ఈ పథకం ఆడపిల్లలకు ఎంతో బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, పోస్ట్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు కేటాయించండి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తమకు ప్రభుత్వం 2007వ సంవత్సరంలో ఇంటి స్థలాలు కేటాయించి, తిరిగి ప్రభుత్వం వెనక్కు తీసుకున్నదని... అయితే ఇప్పటికి ఆన్ లైన్ లో తమ పేర్లు అలాగే ఉన్నాయని, తమ పేర్లను ఆన్ లైన్ నుంచి తొలగించండి లేదా తమకు కేటాయించిన స్థలాన్ని తమకు ఇవ్వాలని బాధితులు రెవెన్యూ అధికారుల ముందు వాపోయారు. శుక్రవారం ఈ విషయంపై రెవెన్యూ ఇన్స్ పెక్టర్ అమరేంద్రకు వినతిని ఇచ్చిన బాధితులు తమ సమస్యను వివరించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, పట్టణంలో నివాసం ఉంటూ ఇల్లు లేని తమకు 2007వ సంవత్సరంలో కొటిపి వద్ద సర్వే నెంబరు 35-1లో ఇంటి స్థలాలను కేటాయించారని, దీంతో పాటు ఇళ్ల నిర్మాణాలకు ఋణాల ను సైతం మంజూరు చేశారన్నారు. ఆ సమయంలో తమ వద్ద ఉన్న డబ్బులతో పునాదులు వేసుకున్నామని, దీనికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ బిల్లులు సైతం మంజూరు చేశారన్నారు. అనంతరం ఒక్కసారిగా ధరలు పెరగడంతో ఇంటిని నిర్మాణం చేసుకోలేకపోయామన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు వాటిపై ఏ మాత్రం పట్టించుకోలేదని, చివరకు వైసిపి ప్రభుత్వం సమయంలో నిర్మాణం చేసుకున్న పునాదులను పగలగొట్టి స్థలాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అయితే ఇప్పటికే ఆన్ లైన్ లో తమ పేర్లు ఉండడంతో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందిగా మారిందన్నారు. ఆన్ లైన్ లో తమ పేర్లు తొలగించి, తమకు ఇంటి స్థలాలను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ఆర్ ఐ మాట్లాడుతూ, పరిశీలన చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు విజయ, గంగమ్మ, జయమ్మ, ఆశ్వర్థమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677